# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## కాంతితో క్రాంతి

అక్టోబర్ 7, 2023

రాత్రి 7:00 గంటల నుండి 7:05 వరకు
5 నిమిషాల పాటు... 5 కోట్ల ఆంధ్రులు ఒక్కటిగా...

## చంద్రబాబు గారికి మద్దతుగా మీ ఇళ్లలో లైట్లు ఆఫ్ చేయండి

బాబుతో నేను

వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి దీపాలు,
కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్‌లు, టార్చ్ లైట్లు..
వీటిలో వేటినైనా తీసుకుని వెలుగు చూపించండి.
రోడ్డుపై ఉంటే వాహనాల లైట్లు బ్లింక్ (ఆఫ్ & ఆన్) చేయండి

దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయండి

#KanthithoKranthi



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

41 వసంతాల తెలుగుదేశం ప్రస్థానంలో కార్యకర్తలదే ప్రధాన భూమిక. తెలుగు తమ్ముళ్ల శ్రమ, అంకితభావంతోనే చెక్కు చెదరకుండా పసుపు జెండా రెపరెలాడుతోంది. దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించి అమలు చేసిన రాజకీయ పార్టీ టీడీపీనే. 2014లో కార్యకర్తల సంక్షేమ విభాగం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు రూ.130 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించడం ఒక్క టీడీపీలోనే సాధ్యం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


బీజేపీ కలిసివస్తుందని ఆశిస్తున్నా: పవన్ 8

ఆసియా క్రీడల్లో భారత్‌కు పతకాల శతకం ఖాయం 17

రెండు రోజుల్లో తెలంగాణకు ఎన్నికల షెడ్యూల్ 17


# వ్యవస్థలను మేనేజ్ చేసి.. చంద్రబాబును రిమాండ్‌లో ఉంచారు



- జగన్ తప్పులను ఎత్తిచూపి, ప్రజల తరపున పోరాడినందుకే అక్రమ కేసులు
- ఆలస్యం కావొచ్చు కానీ న్యాయమే గెలుస్తుంది..అది మా వైపే ఉంది
- రూ.3వేలకోట్ల అవినీతి అని మొదలుపెట్టి ఇప్పుడు రూ.27కోట్లకు వచ్చారు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించేలా కార్యక్రమం
- త్వరలోనే టీడీపీ - జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటుచేస్తాం
- జైల్లో చంద్రబాబు భద్రతపై ఆందోళన ఉంది
- ఆనాడు చంద్రబాబు చిటికేసి ఉంటే జగన్ రోడ్లపై తిరిగేవాడా

**చంద్రబాబుతో ములాఖత్ అనంతరం మీడియా సమావేశంలో యువనేత నారా లోకేష్**

రాజమహేంద్రవరం: వైసీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను బయటపెట్టి, ప్రజల తరపున పోరాడుతున్నందుకే దొంగ కేసులు పెట్టి, వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా చంద్రబాబును జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతో నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి శుక్రవారం సాయంత్రం ములాఖత్ అయ్యారు. అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ... పోలవరం నిర్మాణం, యువత ఉద్యోగాల కోసం పరిశ్రమలు,ఏపీకి రావాల్సిన జలాల కోసం జగన్‌ను నిలదీసినందుకు, ఇసుక, మద్యం దందా గురించి ప్రశ్నించినందుకే

- మిగతా 2లో..

# కాంతితో క్రాంతి

- నేడు టీడీపీ మరో వినూత్న నిరసన
- రాత్రి 7-7.05 మధ్య సెల్‌ఫోన్ లైట్లు, కొవ్వొత్తులు, దీపాలు వెలిగించాలని పిలుపు

3




## రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై కేసులు: ధూళిపాళ్ల

6

షెల్ కంపెనీలు, క్విడ్ ప్రోకో, ఇన్‌సైడ్ ట్రేడింగ్...

## వీటికి కేరాఫ్ అడ్రస్ జగన్: నిమ్మల

7

స్కిల్ కేసులో పూర్తి వాస్తవాలు ప్రజల ముందు ఉంచిన టీడీపీ

పార్టీకి వచ్చిన విరాళాల్ని అవినీతి సొమ్ముగా చూపడం ..

# కేసులో డొల్లతనమే: అచ్చెన్న



పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ, ఎం.ఎస్.రాజు, పంతగాని నరసింహ ప్రసాద్, తదితరులు

- పార్టీ విరాళాల్ని అవినీతి సొమ్ముగా చూపడం వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనం
- టీడీపీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు.. జగన్ సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధమేమిటి
- రూ.3.300 కోట్ల అవినీతి అని విషప్రచారం..
  చివరకు రూ.27 కోట్ల పార్టీ ఫండ్‌ను అవినీతి సొమ్ముగా భూతద్దంలో చూపే ప్రయత్నం
- స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన పూర్తి వాస్తవాల ప్రతిరూపమే ఈ పుస్తకం

2

**'స్కిల్‌పై నిందలు వేయడమంటే, యువత భవితపై దాడిచేయడమే' పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



# వైసీపీలో కలవరం

- జగన్‌రెడ్డి మెడకు చుట్టుకున్న చంద్రబాబు అరెస్ట్
- పెరిగిన సానుభూతిపై ఆందోళన
- ఓడిపోతామనే భయంలో నేతలు
- ఎన్నికలప్పుడు అరెస్ట్ అవసరమా అంటూ ధిక్కారాలు
- చంద్రబాబు చుట్టూ తెలంగాణా రాజకీయం

4

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ వైసీపీలో కలవరం సృష్టించింది. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయకుండానే అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం భావిస్తున్న తరుణంలో వైసీపీ నేతల్లో గుబులు పట్టుకుంది.

షెల్ కంపెనీల ద్వారా రూ.27 కోట్లు కాదు కదా..

## 27 పైసలు కూడా రాలేదు

- చట్టబద్ధంగా కంపెనీల ద్వారా వచ్చింది రూ.27 లక్షలు
- న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్న ఏఏజీ పొన్నవోలు
- ఆర్థిక వ్యవహారాల్లో ఎంతో పారదర్శకంగా చంద్రబాబు, లోకేష్
- దేవాన్ష్‌తో సహా ప్రతి ఏటా స్వచ్ఛందంగా ఆస్తుల ప్రకటన
- జగన్‌రెడ్డిగానీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గానీ ఎప్పుడైనా ఆస్తులు ప్రకటించారా?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

8

# వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌లో ఉంచారు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబుపై లేని ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారు. స్కిల్ కేసులో ఈ ప్రభుత్వం మొదట రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. తర్వాత రూ.371 కోట్లు, ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు. మరో వారం పోతే ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తేలిపోతుంది. అవినీతి చేయాల్సిన అవసరం మాకు లేదు. 1992 నుండి 2013 వరకు భువనేశ్వరి, 2013 నుండి బ్రాహ్మణి హెరిటేజ్ బాధ్యతలు చూస్తున్నారు. మేము సంపాదించుకున్న దాంతోనే పార్టీని నడుపుతూ రాజకీయం చేస్తున్నాం. మా తల్లి మాజీ సీఎం ఎన్టీఆర్ కూతురు.. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు భార్య. అయినా ఏనాడూ బయటకు రాలేదు. కానీ మా కుటుంబాన్ని ఈ సైకో జగన్ రోడ్డుపైకి తెచ్చారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేస్తాం. ప్రజల తరఫున పోరాడుతున్నందుకే చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు బనాయించారు. 14 ఏళ్లు సీఎంగా, 14 ఏళ్లకుపైగా ప్రతిపక్ష నేతగా నిరంతరం ప్రజలకు సేవచేసిన వ్యక్తి చంద్రబాబు. హైదరాబాద్‌లోని సైబరాబాద్‌కు పునాది వేశారు. పోలవరంలో 72శాతం పూర్తవ్వడానికి చంద్రబాబే కారణం. ఏపీలో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారు. అలాంటి వ్యక్తిపై వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచడం దారుణం. న్యాయం అందడం ఆలస్యం కావొచ్చు కానీ... అంతిమంగా న్యాయమే గెలుస్తుంది.న్యాయం మా వైపే ఉందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

### మా ఎకౌంట్లన్నీ పారదర్శకమే

1992లో చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ పెట్టారు. దాని ద్వారా వచ్చిన డబ్బులతో మేం రాజకీయం చేస్తున్నాం. పదేళ్లుగా మా ఆస్తులు ప్రకటిస్తున్నాం. మాకున్న ప్రతిఎకరా, ప్రతి గజం, ప్రతి రూపాయి వివరాలు ప్రజల ముందు పెట్టాం. ఏనాడూ ఈ ప్రభుత్వం మేం చూపుతున్నవి తప్పని నిరూపించలేక పోయింది. నిరూపిస్తే మా ఆస్తులన్నీ రాసిస్తామని కూడా చెప్పాం. అయినా నిరూపించలేదు. షెల్ కంపెనీలకు డబ్బులు మళ్లించారని తప్పుడు ఆరోపణలు చేశారు. టీడీపీకి ఒక పద్ధతి, క్రమశిక్షణ ఉన్నాయి. ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకూ పద్ధతిగా నడిపిస్తూ వచ్చాం. ఆనాడు చంద్రబాబు ఒక్క చిటికేసి ఉంటే ఈ పిచ్చి జగన్ రోడ్డుపై తిరిగి పాదయాత్ర చేసేవాడు కాదు. 2014, 2016, 2018లో పార్టీ సభ్యత్వాలు చేశాం, 2022లో కూడా సభ్యత్వాలు చేశాం. దీనికి రుసుముగా రూ.100లు చొప్పున తీసుకున్నాం. 1300 బ్రాంచిల్లో మా కార్యకర్తలు రుసుమును జమచేశారు. ఆ డబ్బులు టీడీపీ మెయిన్ అకౌంట్ కు వచ్చాయి. టీడీపీ కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు ప్రమాదంలో చనిపోయిన వారికి బీమా కూడా చెల్లించాం. దేశంలో మరెక్కడా లేనివిధంగా రూ.110 కోట్ల ప్రమాదా బీమా సొమ్మును టీడీపీ



కార్యకర్తలకు అందించాం. అద్భుతమైన ప్రమాద బీమాను మేము ఏర్పాటు చేశామని లోకేష్ తెలిపారు.

### నాపైనా చేస్తున్నవన్నీ తప్పుడు ఆరోపణలే

చంద్రబాబు అరెస్టు తర్వాత నాపైనా అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో 41 ఏ నోటీసు ఇస్తామన్నారు. ఫైబర్ గ్రిడ్‌లో నా పాత్ర లేదు..ఆధారాలుంటే 41ఏ నోటీసు ఇస్తామని కోర్టుకు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో 1982 నుండి పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా టీడీపీ రాష్ట్రప్రజానీకానికి సేవ చేస్తోంది. కర్నూలు జిల్లాలో వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం కన్నా చంద్రబాబు ముందు స్పందించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు మాస్కులు, మందులు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో తెలుగువాళ్లు చిక్కుక్కుంటే ప్రత్యేక విమానం ఏర్పాటుచేసి ఇంటి దగ్గర వరకు సురక్షితంగా వదిలిపెట్టాం. అది ప్రజలపట్ల మా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి. 28 రోజులు వ్యవస్థలను మేనేజ్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌లో పెట్టినా ప్రజల కోసం పోరాడాలని చంద్రబాబు మాతోచెప్పారు.నేనుగానీ,మా కుటుంబ సభ్యులుగానీ ఏనాడూ తప్పు చేయలేదు. నేను తప్పుచేస్తే జైలుకుపంపే మొదటివ్యక్తి చంద్రబాబు. న్యాయపోరాటం చేస్తున్నాం. సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ పై విచారణతో పాటు, ఏసీబీ కోర్టులో బెయిల్‌పై తీర్పు సోమవారానికి వాయిదావేశారు. చంద్రబాబునాయుడుపై మోపినతప్పుడు కేసులపై శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

### రేపు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా సాయంత్రం 7గంటలకు ప్రతిఒక్కరూ లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు, సెల్ ఫోన్ టార్చ్ లైట్ వేసి సంఘీభావం తెలుపుతాం. టీడీపీ ఏ పిలుపిచ్చినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత రాష్ట్రపతి నుండి ఇతరపార్టీల వారిని కలిశాం. వారంతా చంద్రబాబు తప్పు చేయరనే చెప్పారు. టీడీపీ అకౌంట్లవివరాలు సీఐడీ అడిగితే మెయిల్ ద్వారా అందించాం. మాకు వచ్చిన ప్రతిరూపాయిని ప్రతి మహానాడులో కార్యకర్తల ముందు వివరాలు పెడుతున్నాం. ఎన్నికల కమిషన్, ఐటీకి కూడా పంపించాం. టీడీపీ అధికారంలో ఉన్నా వైసీపీకి ఎక్కువ ఎల క్టోరల్ బాండ్లు వచ్చాయి. వందకోట్ల దాకా వైసీపీకి వచ్చాయి. వైసీపీకి వంద కోట్లు ఎవరిచ్చారో ఏసీబీ బయటపెట్టగలదా?నిరంతరం ప్రజలకు సేవచేయాలని ఆలోచించే వ్యక్తి చంద్రబాబు. జగన్ తనకేసుల మాఫీ కోసం కృష్ణా జలాలను తాకట్టుపెట్టారని చంద్రబాబు బాధపడుతున్నారు. ఈప్రభుత్వ కక్షసాధింపులవల్ల రాష్ట్రంలోని పరిశ్రమలు పక్క రాష్ట్రానికి వెళ్తున్నాయి. పోలవరం అటకెక్కింది.రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉంది. అప్పులు ఎక్కువ చేస్తున్నారు. ప్రజల భవిష్యత్ ఏంటని చంద్రబాబు బాధపడుతున్నారని లోకేష్ చెప్పారు.

### త్వరలో టీడీపీ-జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ

టీడీపీ - జనసేన జాయింట్ యాక్షన్ కమిటీని త్వరలో ప్రకటిస్తాం. ఆకమిటీ నిర్ణయించిన కార్యక్రమాలను అమలుచేస్తాం. టీడీపీ-జనసేన పొత్తుపై వైసీపీ ఎందుకు కంగారు పడుతోంది. టీడీపీ-జనసేన కలిసే ఎన్నికలకు వెళ్తాయి. మమ్మల్ని చూసి వైసీపీ ఎందుకు భయపడుతోంది? ఎక్కడనుంచి పోటీచేయాలన్నది మేం నిర్ణయించుకుంటాం.

కంచుకోటలో కాకుండా మరోచోట పోటీచేయాలని జగన్‌ను మేము ఏనాడైనా అడిగా మా? వైసీపీ నేతలు పోలీసులు లేకుండా వస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల తరఫున పోరాడు తుంటే పవన్‌కు నోటీసులిచ్చారు. దాడి చేయడానికి ప్రయత్నించారు. రెండు రోజులు చంద్రబాబును కస్టడీ కి తీసుకున్నారు.. చంద్రబాబును సీఐడీ ప్రశ్నలు అడి గిందో... సీఐడీని చంద్రబాబు ప్రశ్నలడిగారో అర్థంకా లేదు. ఎక్కడా తాను చట్టాలు ఉల్లంఘించలేదని చంద్ర బాబు బల్లగుద్ది మరీ చెప్పారు. ఏనాడూ చంద్రబాబు చట్టాన్ని దుర్వి నియోగం చేయలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు 2వేల ఫైల్స్ క్లియర్ చేశాను. ఏ చిన్న తప్పు కూ ఆస్కారమీయలేదు. పని వేగంగా జరగాలని చంద్రబాబు చెప్పేవారు. టీడీపీ పోరాటం ఆగలేదు..175 నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంటింటికీ బాబుతో నేను అనే కార్యక్రమం జరుగుతోంది. నా పాదయాత్రపైనా అందరితో చర్చించినిర్ణయం తీసుకుంటా. ప్రధాని, హోంమంత్రి అపాయింట్మెంట్ నేను అడగలేదు. రాష్ట్రపతిని కలసి ఈ రాష్ట్రంలో జరిగే రాజ్యాంగ ఉల్లంఘన, దొంగ కేసుల గురించి చెప్పానని లోకేష్ చెప్పారు.

### చంద్రబాబు భద్రతపై ఆందోళన ఉంది

చంద్రబాబు ఎప్పుడూ అయన ఆరోగ్యం కాపాడుకుంటారు.. కానీ ఇప్పుడు భౌతికంగా ఆయన భద్రతపైన ఆందోళన ఉంది. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబుపై దాడిచేస్తామని ఎస్పీకి లేఖకూడా వచ్చింది. చంద్రబాబుకు జైల్లో సరైన భద్రతలేదు. నక్సల్స్, గంజాయి బ్యాచ్ జైల్లో ఉంది. చంద్రబాబు జైల్లోకి వెళ్లే వీడియోలు ఎందుకు బయటకు వచ్చాయి.. దానిపై ప్రభుత్వం స్పందించలేదు. వైసీపీ అనుకూల మీడియా కూడా ఆ వీడియోలను ప్రసారంచేసింది. దీనిపై మేము కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిత్వశాఖకు ఫిర్యాదుచేస్తాం. బయటకు వచ్చిన యువగళం వాలంటీర్లలో కొందరిని మళ్లీ జైల్లో పెట్టారు. మేం అధికారంలోకి వచ్చాక చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసు అధికారులపైనా జ్యుడిషియల్ విచారణవేసి చర్యలుతీసుకుంటాం. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పోలీసులు అమలు చేయాలి. యువగళాన్ని ఎప్పుడు ప్రారంభించాలనే విషయమై పార్టీ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

### ఆధారాల్లేకుండా ఆరోపణలు చేయను

జగన్ ఢిల్లీకి ఎందుకు వెళ్లారో వైసీపీ ఎంపీలను అడగాలి. చంద్రబాబు అరెస్టు అంశంలో కేంద్ర హస్తం ఉందనడానికి ఆధారాలు లేవు. ఆధారాలు లేకుండా నేను ఆరోపణలు చేయను. హెరిటేజ్ ఫుడ్స్ లో నేను షేర్ హోల్డర్‌ని మాత్రమే. బ్యాలెన్స్ షీటు, డాక్యుమెంట్లు అడిగే అర్హత నాకు లేదు.అది కోర్టు దృష్టికి తీసుకెళ్తే మా వాదనతో ఏకీభవించింది. నేను ఎక్కడికీ పారిపోలేదు.. పోను కూడా. చంద్రబాబు ఏనాడూ అవినీతి చేయలేదు. చంద్రబాబును జైల్లో పెట్టినా కూడా ఈ ప్రభుత్వం భయపడుతోంది. కొవ్వొత్తులు పట్టుకున్నా, విజిల్ వేసినా, పోస్టర్ పట్టుకుని రోడ్డుపై నడిచినా కేసు పెడుతున్నారు. టీడీపీ నేతల వాహనాలు ఆపుతున్నారు. ఈరోజు ఉదయం ఉండవల్లి నుండి రాజమహేంద్రవరం వస్తుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని లోకేష్ పేర్కొన్నారు.

# పార్టీకి వచ్చిన విరాళాల్ని అవినీతి సొమ్ముగా చూపడం ..
# కేసులో డొల్లతనమే: అచ్చెన్న



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతిని రుజువు చేసే ఎలాంటి ఆధారాలూ చూపించలేని జగన్‌రెడ్డి ప్రభుత్వం చివరికి తమ పార్టీ అధికారిక ఖాతాకు వచ్చిన విరాళాలను ఆ కేసుకు ముడి పెడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. స్కిల్ పై నిందలు వేయడమంటే, యువత భవితపై దాడిచేయడమే అనే పుస్తకాన్ని పార్టీ జాతీయ కార్యాలయంలో ఇతర నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై వాస్తవాల ప్రతిరూపమే ఈ పుస్తకమన్నారు. ఈ పుస్తకం ద్వారా ఈ కేసులో వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. దశాబ్దాల తన రాజకీయ జీవితాన్ని ప్రజలకోసమే అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయుడిని 28 రోజులుగా జైల్లోనే ఉంచారు. ఆయన్ని అరెస్ట్ చేసినప్పటినుంచీ నేటివరకు జరుగుతున్న పరిణామాలు గమనిస్తే, టీడీపీ అధినేత ఏ తప్పు చేయలేదనే నిజాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచీ దుష్ప్రచారం చేస్తూ, లేని అవినీతిని ఉన్నట్టు చూపే ప్రయత్నం చేస్తూనే ఉంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగిందని చెప్పారు. అలానే ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అంశాల్లో కూడా అవినీతి జరిగిందని విషప్రచారం చేస్తున్నారు. వాటన్నింటికీ సంబంధించి ఇప్పటికే టీడీపీ ప్రజలకు అనేక వాస్తవాలు తెలియచేసింది. తాజాగా నేడు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వ్యవహారానికి సంబంధించిన అన్ని విషయాలు వెల్లడిస్తూ ఒక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నాం. అలానే ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అంశాలను కూడా ప్రజలకు తెలియచేసేందుకు వాటికి సంబంధించిన పూర్తి సమాచారంతో పుస్తకాలు విడుదల చేయబోతున్నామని అచ్చెన్నాయుడు చెప్పారు.

### టీడీపీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు.. జగన్ సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధమేంటి?

చంద్రబాబునాయుడు ఏ తప్పూ చేయలేదని మేం తొలినుంచీ చెబుతున్నాం. కానీ పిచ్చి జగన్, పిచ్చి మంత్రులు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో రూ.3,300కోట్ల అవినీతి జరిగిందని నోటికొచ్చినట్టు మాట్లాడారు. తర్వాత రూ.330కోట్ల అవినీతి అని కారు కూతలు కూశారు. నిన్నటికి నిన్న ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి రూ.27కోట్లు టీడీపీ ఖాతాకు వెళ్లాయంటున్నారు. పొన్నవోలు మతి చలించి పిచ్చి పిచ్చిగా మాట్లాడాడని అతని మాటల్ని బట్టే అర్థమవుతోంది. తెలుగుదేశం పార్టీ ఖాతాకు వచ్చిన నిధులకు.. ప్రభుత్వం చెబుతున్న అవినీతికి ఏం సంబంధం? జగన్ రెడ్డి చేసినట్టు అవినీతి చేసి, ఆయన సొంత ఖాతాకో.. ఆయన సంస్థల ఖాతాలకో.. ఆయన భార్య ఖాతాకో నిధులు రాబట్టుకుంటే, అదీ అసలైన అవినీతి. దేశంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి. వాటిలో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలున్నాయి. అలానే తెలుగుదేశం, వైసీపీ వంటి అనేక ప్రాంతీయ పార్టీలున్నాయి. ప్రతి రాజకీయ పార్టీకి చట్టానికి లోబడి పార్టీ ఫండ్ వస్తూంటుంది. అలానే తెలుగుదేశానికి నిధులు వచ్చాయి. ఆ నిధులకు లెక్కలున్నాయి. అలా వచ్చిన నిధుల్ని అవినీతి సొమ్ము అనే దుస్థితికి ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి వచ్చారంటే వీరు ఎంత దిగజారిపోయారో అర్థం చేసుకోవాలని అచ్చెన్నాయుడు అన్నారు.

### వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనం

తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ ప్రైవేట్ వ్యక్తులు, ప్రజల నుంచి పార్టీ నిర్వహణ కోసం నిధులు సేకరించలేదు. పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావైనా, చంద్రబాబు నాయుడైనా కార్యకర్తల నుంచి సభ్యత్వ రుసుము రూపంలో వచ్చిన సొమ్ముతోనే పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. పార్టీ ఏ రకంగా నడుస్తోంది.. సభ్యత్వం ద్వారా వచ్చే సొమ్ము వివరాలను ఎప్పటికప్పుడు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా తెలియచేస్తున్నాం. అలా వచ్చిన సొమ్మును అవినీతి సొమ్ముగా చూపి చంద్రబాబు ద్వారా లబ్ధిపొందిన వారే పార్టీకి నిధులిచ్చారని చెప్పడం ఈ పనికి మాలిన ముఖ్యమంత్రి, అతని మోచేతి నీళ్లు తాగే వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనం అని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

### అంగళ్లు కేసులో 150 మంది

## టీడీపీ నేతలకు ముందస్తు బెయిల్

**- చల్లా బాబుకు బెయిల్ మంజూరు**

అమరావతి: అంగళ్లు కేసులో 150 మంది టీడీపీ నేతలకు హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పీలేరు పోలీస్ స్టేషన్‌లో రెండు వారాల్లో లొంగిపోయి పది వేల విలువ చేసే రెండు షూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. నాలుగు వారాలు పాటు పీలేరు పోలీస్ స్టేషన్‌లో శని, ఆది, సోమవారాల్లో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపుగా 150 మందికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు.

మరోవైపు ఇదే.. కేసులో టీడీపీ నేత చల్లాబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 45 వేల షూరిటీ బాండ్లు సమర్పించాలని ఆదేశించింది. చంద్రబాబు పుంగనూరు పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణలల్లో చల్లాబాబుపై పోలీసులు ఏడు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే నాలుగు కేసుల్లో హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. మిగతా మూడు కేసుల్లో చల్లా బాబు లొంగిపోయారు. చల్లాబాబు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. చల్లా బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో పిటీషన్ వేశారు. చల్లాబాబు తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, అనుమోలు జ్యోతిరత్న వాదనలు వినిపించారు.

### అంగన్వాడీలకు

## షోకాజ్ నోటీసులివ్వడం దుర్మార్గం

**ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్న ఆచంట సునీత**

అమరావతి: టీడీపీ దీక్షా శిబిరంలో పాల్గొన్నారంటూ అంగన్వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం జగన్మోహన్ రెడ్డి నియంతృత్వానికి పరాకాష్ట అని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కుప్పంలో ఏర్పాటు చేసిన టీడీపీ దీక్షా శిబిరంలో అంగన్వాడీలు పాల్గొనడం తప్పా? చంద్రబాబు ప్రజా నాయకుడు. ఆయన జీవితమంతా ప్రజల కోసమే పనిచేశారు. అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా? నిరసన తెలిపే హక్కు లేదా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? 70 మంది అంగన్వాడీలు, సహాయకులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. అంగన్వాడీలపై సీఎం జగన్‌రెడ్డి కక్ష కట్టారు. నాలుగేళ్లుగా వారి సమస్యలు పరిష్కరించకుండా ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అణిచివేత ధోరణి విడనాడాలి. తక్షణమే అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసు ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో సునీత డిమాండ్ చేశారు.

# కాంతితో క్రాంతి

అమరావతి: మరో వినూత్న నిరసనకు టీడీపీ పిలుపు ఇచ్చింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకిస్తూ ఈ నెల 7న (శనివారం) కాంతితో క్రాంతి కార్యక్రమం పేరిట నిరసన తెలియజేయాలని కోరింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నారా బ్రాహ్మణి వేరువేరుగా పిలుపు ఇచ్చారు. మన రాష్ట్రాన్ని, మన భవిష్యత్తును చీకటి చేసి... దాన్ని కనిపెట్టకుండా మనల్ని కళ్ళు మూసుకో అంటున్నారు కొందరు. చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగులేదు అనుకుంటున్నారు. కానీ రాష్ట్రంలో చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందని వాళ్లకు తెలీదు. మనమెందుకు చీకట్లో ఉండాలి? తెలుగుదేశం పార్టీ కాంతితో క్రాంతి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 7, రాత్రి 7 గంటలకు ఇళ్లలో లైట్స్ ఆపేసి, బయటకు వచ్చి 5 నిమిషాల పాటు దీపాలు, సెల్‌ఫోన్ లైటు లేదా కొవ్వొత్తులు వెలిగిద్దాం. రోడ్డుపై ఉంటే వాహనాల లైట్లు బ్లింక్ చేయటం ద్వారా చంద్రబాబుకు సంఘీభావం తెలియజేద్దాం. వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి కొవ్వొత్తులు, టార్చిలైట్లు, సెల్‌ఫోన్ లైట్, దీపాలు.. దేనితోనైనా వెలుగు చూపించాలన్నారు. బాబు తో నేను అంటూ వీడియోలు తీసి షేర్ చేద్దామని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం

చంద్రాబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, ఆయనకు మద్దతుగా శనివారం జరిపే నిరసనతో గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం అని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు. గతంలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లుగానే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుఇచ్చారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా భారత కాలమానం ప్రకారం ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు టీడీపీ మరో వినూత్న నిరసన

### చీకటిని తరిమేసే క్రాంతి మొదలైందని వారికి తెలీదు: బ్రాహ్మణి

అమరావతి: చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగులేదని కొందరు అనుకుంటున్నారని.. కానీ రాష్ట్రంలో చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందని వారికి తెలీదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణామాల నేపథ్యంలో 'కాంతితో క్రాంతి' నిరసన కార్యక్రమానికి ఆ పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై బ్రాహ్మణి ట్వీట్ చేశారు.

# జగన్ పూర్తిగా ప్రజల నమ్మకం కోల్పోయాడు!

- ప్రజాబలం ముందు అధికారం, ధనబలం నిలువలేవు
- ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ కుట్ర
- రాజమహేంద్రవరం క్యాంప్ లో ముఖ్యనేతలతో సమావేశంలో లోకేష్

రాజమహేంద్రవరం: జగన్ ప్రజల నమ్మకం పూర్తిగా కోల్పోయాడని, కేవలం పోలీసులను, సీఐడీని మాత్రమే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో యువనేత లోకేష్ శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. చంద్రబాబుపైన, తనపైన ప్రభుత్వం వరుసగా పెడుతున్న అక్రమ కేసుల విషయంలో ఢిల్లీలో ఉండి గత మూడువారాలుగా చేస్తున్న న్యాయపోరాటాన్ని నేతలకు వివరించారు. ఇటు ప్రజా క్షేత్రంలో, అటు న్యాయస్థానాల్లో పోరాటం కొనసాగించాల్సి ఉందని అన్నారు.



చంద్రబాబును అరెస్టు చేసిన 28 రోజుల తరువాత కూడా దర్యాప్తు సంస్థ ఆధారాలు చూపలేకపోవడంతో కేసుల్లో డొల్లతనాన్ని ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీగా టీడీపీకి వచ్చిన విరాళాలనే అవినీతి సొమ్ము అని స్కిల్ డెవలప్మెంట్ కేసులో నమ్మించే ప్రయత్నం చేసి సీఐడీ మరింత అభాసుపాలైందని లోకేష్ అన్నారు. ప్రజాబలం ముందు అధికార బలం, ధన బలం నిలిచే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కక్ష పూరిత రాజకీయాలపై మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లోకేష్ నేతలకు సూచించారు. కార్యకర్తల నుంచి అధినేత వరకు అందరిపై కేసులు పెట్టడం ద్వారా ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ రెడ్డి కుట్ర అని పేర్కొన్నారు. ఆధారాలు లేని కేసులు ఎక్కువ రోజులు న్యాయస్థానాల్లో నిలువలేవని, త్వరలో తప్పుడు కేసులనుంచి బయటకు వచ్చి, రెట్టించిన ఉత్సాహంతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.




### చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటీషన్‌లపై

## తీర్పు సోమవారానికి వాయిదా

విజయవాడ: తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్, కస్టడీ పిటీషన్‌లపై శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగిసాయి. తీర్పును న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు. ఇప్పటికే మూడు రోజుల నుంచి ఏ రోజుకారోజు వాదనలు ముగిసి తీర్పు వస్తుందని ఆశించినప్పటికీ.. ఇరువురు న్యాయవాదుల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. గత కోర్టులు ఇచ్చిన తీర్పులను కూడా న్యాయవాదులు ప్రస్తావించారు. బుధవారం మొదలైన వాదనలు శుక్రవారం మధ్యాహ్నంతో ముగిసాయి.

ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును వాయిదా వేశారు. చంద్రబాబుకు బెయిల్ ఇస్తారా? లేక కస్టడీకి ఇస్తారా? అన్న దానిపై దాదాపు 10 రోజుల నుంచి ఏసీబీ కోర్టులో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుంచి విచారణ పూర్తి స్థాయిలో జరిగింది. దీనికి సంబంధించి చంద్రబాబు తరపున ప్రమోద్ కుమార్ దుబే, సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు.






# లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపిన అమరావతి రైతులు

రాజమహేంద్రవరం: అమరావతి రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రాజమండ్రిలో యువనేత నారా లోకేష్ ను కలిసి సంఘీభావం తెలిపారు. అమరావతి రాజధాని పరిధిలోని మందడం నుంచి బయలుదేరిన రైతులు ప్రయాణించే బస్సులను మధ్యలో అడ్డుకున్నారు. దారిపొడవునా పోలీసులు అడ్డంకులు సృష్టించినా వివిధ మార్గాల్లో రాజమండ్రి లోని క్యాంప్ వద్దకు చేరుకున్నారు. రాజధాని రైతులు ఏర్పాటుచేసుకున్న బస్సులను మార్గమధ్యంలోనే నిలిపివేసినా మధ్యాహ్నం లోకేష్ రాగానే జై చంద్ర బాబు, జై లోకేష్ అంటూ రాజధాని రైతులు నినాదాలు చేశారు. ఇదిలావుండగా ఉండవల్లి నివాసం నుండి రాజమహేంద్రవరానికి రోడ్డు మార్గాన బయలుదేరిన నారా లోకేష్ ను కలిసేందుకు మార్గమధ్యంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున రోడ్లపైకి రాగా, పోలీసులు అడ్డుకున్నారు. లోకేష్ వచ్చే మార్గంలో ఎవరూ రోడ్లపైకి రాకుండా అంక్షలు విధించారు. టోల్ గేట్ల దగ్గర తనిఖీలు నిర్వహించి పార్టీ శ్రేణులుగా అనుమానమున్నవారిని నిలిపేశారు. పోలీసుల ఆటంకాలు ఛేదించుకొని వేలాదిమంది మహిళలు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి లోకేష్ కు సంఘీభావం తెలిపారు. బాబుతో నేను ప్లకార్డులు పట్టుకుని మద్దతు తెలిపారు. తమను కలిసేందుకు వచ్చిన మహిళలు, కార్యకర్తలు, రాజధాని రైతులకు లోకేష్, భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్యపడొద్దని, త్వరలోనే చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని భరోసా ఇచ్చారు.





# వైసీపీలో కలవరం



- జగన్‌రెడ్డి మెడకు చుట్టుకున్న చంద్రబాబు అరెస్ట్
- పెరిగిన సానుభూతిపై ఆందోళన
- ఓడిపోతామనే భయంలో నేతలు
- ఎన్నికలప్పుడు అరెస్ట్ అవసరమా అంటూ ధిక్కారాలు
- చంద్రబాబు చుట్టూ తెలంగాణ రాజకీయం

అమరావతి(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ వైసీపీలో కలవరం సృష్టించింది. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయకుండానే అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం భావిస్తున్న తరుణంలో వైసీపీ నేతల్లో గుబులు పట్టుకుంది. ఎన్నికలు మరో ఆరు నెలల్లో జరగనున్న నేపథ్యంలో ఈ అక్రమ అరెస్ట్ తమ కొంప ముంచుతుందనే ఆందోళనలో ఉన్నారు. ఇదే విషయంపై తమ ప్రయివేట్ సంభాషణల్లోనూ, తమను కలిసిన ఆత్మీయులతోనూ తమ ఆందోళనను వెలిబుచ్చుతున్నారు. అసలే ప్రభుత్వ వ్యతిరేకతతో మళ్లీ గెలుస్తామా లేదా అనే అనుమానంలో ఉన్న తమకు గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడు ఈ అక్రమ అరెస్ట్ అంశం వచ్చి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబును కూడా అరెస్ట్ చేశాం..జైల్లో పెట్టాం అని కొంతమంది పిల్ల సైకో బ్యాచ్ ఆనందపడినప్పటికీ లోతుగా ఆలోచన చేసేవారు, రాజకీయ పరిణామాలను అర్థం చేసుకునే వైసీపీ నేతలు మాత్రం చంద్రబాబు అక్రమ అరెస్ట్ చూపించబోయే ప్రభావంపై తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అంతర్గత సమాచారం.

## చంద్రబాబుపై పెరిగిన సానుభూతి

మచ్చలేని చంద్రుడుపై బురద చల్లేందుకే యువతకు ఎంతో లాభించిన స్కిల్ స్కీమ్‌ను స్కామ్‌గా మార్చి అక్రమంగా అరెస్ట్ చేశారని చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజు నుండే అత్యధిక మంది ప్రజల భావించారు. సోషల్ మీడియాలోనూ, ప్రజల వ్యక్తిగత సంభాషణలోనూ, మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ప్రజలు చంద్రబాబు అరెస్ట్ అక్రమం, కక్ష పూరితం అని తేల్చి చెప్పేశారు. చంద్రబాబు అరెస్ట్ అయిన రెండో రోజు నుండి ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక..పక్క రాష్ట్రాల్లో...వివిధ దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావంగా ప్రదర్శనలు జరిగాయి. మోత మోగిద్దాం కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ శబ్దాలతో గట్టిగా నిరసనను వినిపించారు. ఆ తర్వాత గాంధీ జయంతి రోజున సత్యమేవ జయతే దీక్షలు దిగ్విజయంగా జరిగాయి. చంద్రబాబు జైలు జీవితం ఒక్కోరోజు పెరిగే కొద్దీ ప్రజల నిరసన తీవ్రతరమౌతుంది. అదే స్థాయిలో వైసీపీలో ఆందోళన పెరుగుతోంది. ఆత్మసాక్షి సంస్థ చేసిన సర్వేలోనూ అరెస్ట్ తర్వాత చంద్రబాబుపైన సానుభూతి పెరిగిందని, అది కచ్చితంగా రానున్న ఎన్నికల్లో ప్రభావితం చూపుతుందని తేలింది. ఈ పరిణామాలన్నీ వైసీపీ నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.

## ఓడిపోతామనే భయంలో వైసీపీ నేతలు

వచ్చే శాసనసభ ఎన్నికలకు సిద్ధమౌతున్న వైసీపీ నేతలకు ఇప్పుడు మరింత భయం పట్టుకుంది. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి పెయిడ్ సర్వేలతో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలుస్తామని సొంత డబ్బా ఎంత కొట్టుకున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు పూర్వమే లోకేష్ యువగళం, చంద్రబాబు పర్యటనలకు వస్తున్న అశేష ప్రజాదరణ చూసి అధికార పార్టీ నేతలు కంగారుపడ్డారు. తమ గెలుపు అవకాశాలపై అనుమానంలో పడ్డారు. అయితే చంద్రబాబును అరెస్ట్ చేస్తే పార్టీ డీలా పడిపోతుందని, కార్యకర్తలు కూడా ఎవ్వరూ పెద్దగా బయటకు రారని జగన్ రెడ్డి భావించారు. కానీ వారి అంచనాలు తప్పి సీన్ రివర్స్ అయ్యింది. సాధారణ ప్రజలు కూడా బయటకు వస్తున్నారు. ఎప్పుడూ బయటకి రాని వారు సైతం రోడ్డు మీదకు వస్తున్నారు. ఈ స్పందన చూసి వైసీపీ నేతలు వణికి పోతున్నారు. రానున్న ఎన్నికల్లో తమ ఓటమి ఖాయమనే భావనలోకి వచ్చారు.

## జగన్ రెడ్డి ఢిల్లీ పర్యటన

వైసీపీ శిబిరంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో జగన్‌రెడ్డి ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను రద్దు చేసుకొని హఠాత్తుగా గురువారం నాడు ఢిల్లీ వెళ్లారు. ఆ రోజు సామర్లకోటలో పేదల కోసం పక్కా ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉండగా ఆఖరి క్షణాల్లో దాన్ని రద్దు చేసుకున్నారు. నక్సలిజంపైన కేంద్రం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఆయన ఢిల్లీ వెళ్లారని పార్టీ వారు చెబుతున్నారు. ముఖ్యమంత్రుల సమావేశం ఉందని ముందుగానే తెలిసినా సామర్లకోట కార్యక్రమం పెట్టుకోవడం.. దాన్ని రద్దు చేసుకొని ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం చర్చకు దారి తీసింది. శుక్రవారం రాత్రి జగన్ రెడ్డి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలవాల్సి ఉంది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు తప్పక చర్చకు వస్తాయని పరిశీలకుల అభిప్రాయం. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బిజెపి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ నాయకులు ఇప్పటికే విమర్శించారు. జగన్ రెడ్డి, అమిత్ షాల సమావేశ వివరాలు వెల్లడి కావడానికి కొంత సమయం పట్టవచ్చు. దేశవ్యాప్తంగానే కాక పలు ఇతర దేశాల్లో కూడా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు ఇప్పటికే భాజపా అగ్ర నాయకత్వం దృష్టికి వచ్చాయి. బిజెపి అగ్ర నాయకత్వా నికి తెలియకుండా జగన్‌రెడ్డి చంద్రబాబును అరెస్ట్ చేసి ఉండరనే అభిప్రాయం బలంగా నాటుకున్న నేపథ్యంలో వీరిద్దరి సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో నామమాత్రం ఓట్లు సంపాదించుకున్న బిజెపి చంద్రబాబు అరెస్ట్ అనంతరం ఇంకా ఆందోళనకు గురౌతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## చంద్రబాబు చుట్టూ తెలంగాణ రాజకీయం

తెదేపా అధినేత అక్రమ అరెస్ట్ జగన్‌రెడ్డికే కాక తెలంగాణా ముఖ్యమంత్రి కేసిఆర్‌కూ, ఆయన పార్టీకి కూడా ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబు అరెస్ట్‌పై మొదట్లో తేలికగా మాట్లాడిన కేటీఆర్ నాలుక కరుచుకోవాల్సి వచ్చింది. పక్క రాష్ట్రంలో చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా చేపట్టిన భారీ నిరసన ప్రదర్శనలు బిఆర్ఎస్‌ను కలవరపెట్టాయి. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో తెలంగాణాలో నెలకొన్నన రాజకీయ వాతావరణంపై నిఘా వర్గాలు ఇచ్చిన నివేదికలు కేసిఆర్‌ను ఆందోళనకు గురి చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి హరీష్‌రావుతో సహా పలువురు బిఆర్ఎస్ అగ్రనేతలు చంద్రబాబు అరెస్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ అరెస్ట్ తెలంగాణ లోని పలు నియోజకవర్గాల్లో ప్రభావం చూపుతుందని కేసిఆర్ పార్టీ ఆందోళన చెందుతోంది. ఏది ఏమైనా.. చంద్రబాబు అక్రమ అరెస్ట్ దేశవ్యాప్తంగా రాజకీయ కాకను రేకెత్తించింది.

### జగన్‌రెడ్డి మెడకు చుట్టుకున్న చంద్రబాబు అరెస్ట్

చంద్రబాబు అరెస్ట్‌తో జరిగిన నష్టాన్ని నివారించే చర్యలు తీసుకోవాలని ఇప్పుడు జగన్‌రెడ్డిపై ఒత్తిడి పెరుగుతోంది. ఎమ్మెల్యేలు, పోటీ చేయాలనుకునే నాయకులంతా పార్టీ అధిష్టానంలో కీలకంగా ఉండే పెద్దనేతల వద్ద చంద్రబాబును అరెస్ట్ చేసి దెబ్బతిన్నామని వాపోతున్నారు. ఎన్నికల ముందు అరెస్ట్ చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నిస్తున్నారు. గోదావరి జిల్లాలకు చెందిన ఓ వైసీపీ నేత చంద్రబాబును అరెస్ట్ చేసి ఎన్నికల ముందు లేని కొరివిని తలతో గొక్కున్నామని మీడియా ప్రతినిధుల ముందు ఘొల్లుమన్నాడు. పెద్ద నేతల ముందు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పార్టీకి నష్టం జరుగుతుందంటూ గట్టిగానే ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఇలాగైతే రానున్న ఎన్నికల్లో తాము పోటీ కూడా చేయలేమని చెప్పేస్తున్నారు. టికెట్లు కూడా తమకు అవసరం లేదని అంటున్నారు. దీంతో పెద్ద నేతలంతా సిఎం జగన్ రెడ్డి వద్దకు క్యూ కట్టారు. ఇప్పటి వరకు జరిగిన నష్టం చాలునని, ఇక నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. అందులో భాగంగానే లోకేష్ అరెస్ట్ ఆలస్యమౌతుందనే వార్తలు వస్తున్నాయి. తామెకొటి తలిస్తే... దేవుడు మరోకొటి ఇచ్చాడన్నట్లు ఇప్పుడు వైసీపీ నేతలు ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్నారు.

చైతన్యరథం

# దారి పొడవునా లోకేష్‌కు జనం సంఘీభావం!












విజయవాడ నుంచి శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరం వెళ్లిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు దారి పొడవునా ఎక్కడికక్కడ ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపారు. చంద్ర బాబుతో మేము, అంతిమ విజయం ధర్మానిదే అంటూ ప్లకార్డులు పట్టుకుని గన్నవరం, దెందులూరు నియోజకవర్గాల్లో వాహనశ్రేణి వచ్చే మార్గంలో నిలబడి లోకేష్‌కు మద్దతు పలికారు. లోకేష్ కూడా వాహనం ఆపి ప్రజలకు అభివాదం తెలిపారు. చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, ధైర్యంగా ఉండాలని శ్రేణులకు సూచించారు.





















# రాజకీయ కుట్రతోనే చంద్రబాబుపై కేసులు: ధూళిపాళ్ల

- స్కిల్ కేసులో ఆరోపణలన్నీ దుష్ప్రచారమే
- యువత భవిత, రాష్ట్రాభివృద్ధికి కృషి చేయటమే చంద్రబాబు చేసిన తప్పా
- కీలకంగా వ్యవహరించిన అధికారులపై కేసులేవీ



అమరావతి: రాజకీయ కుట్రలో భాగంగానే ఈ ముఖ్యమంత్రి, వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడిని, ఆయనకు ఎలాంటి సంబంధం లేని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అన్యాయంగా ఇరికించిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించిన వాస్తవాలను పుస్తకరూపంలో తెలుగుదేశం పార్టీ ప్రజల ముందు ఉంచిందన్నారు. టీడీపీ అధినేతను కుట్రపూరితంగా జైలుకు పంపిన విధానంపై రాష్ట్రప్రజలందరూ ఆలోచన చేయాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం, జగన్ రెడ్డి దృష్టిలో..యువత భవిత, రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడటమే చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించాక, రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్లో ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు, కొత్తగా ఏర్పడిన ఏపీని అభివృద్ధి పథంలో పయనింపచేయాలన్న సత్సంకల్పంతో ఏపీలో 6 మిషన్ల అమలుకు ప్రభుత్వపరంగా శ్రీకారం చుట్టారు. దానిలో ఒకటి నాలెడ్జ్ అండ్ స్కిల్ మిషన్. ఆ మిషన్లో భాగంగా కోట్లాదిమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తే, తద్వారా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి, అభివృద్ధి వేగవంతమవుతుందని అనాడు మా నాయకుడు చంద్రబాబునాయుడు భావించారు. 2013లో గుజరాత్ రాష్ట్రంలో సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలు అమలు చేసిన ప్రాజెక్ట్ ను పరిశీలించాలని ఏపీ నుంచి ప్రత్యేకంగా ఒక అధికారుల బృందాన్ని పంపారు. ఆ బృందం సూచనలు.. సలహాలు పరిగణనలోకి తీసుకొని, నాడు టీడీపీ ప్రభుత్వం యువత భవిత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని అమలుకోసం ప్రత్యేకంగా ఒక శాఖను కూడా ఏర్పాటు చేసింది. ఏపీ యువత భవిత కోసం.. రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడటమే ఈ దుర్మార్గపు ప్రభుత్వం దృష్టిలో చంద్రబాబు చేసిన తప్పా ధూళిపాళ్ల నిలదీశారు.

ఏపీ నుంచి గుజరాత్ వెళ్లిన అధికారుల బృందం అందించిన సూచనలు సలహాలను అనుసరించి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నాటి చంద్రబాబు ప్రభుత్వం దానిలో భాగంగా తొలుత రాష్ట్రంలో 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలు... 36 శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తీసుకుంది. ఆ క్రమంలో రాష్ట్రంలో 42 శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా దాదాపు 2.13 లక్షల మందికి పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, వారిలో 72 వేలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. అంత గొప్పగా అమలైన ప్రాజెక్ట్ లో తప్పు జరిగిందని నిందలేసి అన్యాయంగా చంద్రబాబుని అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గమో ప్రజలు ఆలోచించాలి. ఈ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారంపై ప్రతి ఒక్కరూ లోతుగా ఆలోచించాలని ధూళిపాళ్ల అన్నారు.

## దుష్ప్రచారం, అసత్యాలు.. కట్టుకథల మయం

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ అనుమతి లేదని చెప్పడం పచ్చి అబద్ధం. ఏ నిర్ణయాన్ని అయినా పాలసీపరంగానే అమలుచేసే వ్యక్తి చంద్రబాబునాయుడు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటులో ముఖ్యమైన జీవో నెం-47ను అనాడు టీడీపీ ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న నీలంసహానీ జారీ చేశారు. అదే నీలం సహానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా పనిచేస్తున్నారు. అలానే నాడు టీడీపీ ప్రభుత్వంలో కీలకస్థానంలో ఉన్న అజయ్ కల్లం రెడ్డి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన రూ.4 లక్షలను (సీడ్ కేపిటల్ మనీ) విడుదల చేశారు. కార్పొరేషన్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి సంతకాలు పెట్టిన వారిలో అజయ్ కల్లంరెడ్డితో పాటు, ఐవైఆర్ కృష్ణారావు కూడా ఉన్నారు. ఇలా ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించిన అధికారుల జోలికి వెళ్లకుండా, వారిని విచారించకుండా పాలసీపరంగా నిర్ణయం తీసుకున్న చంద్రబాబునాయుడిని తప్పుపట్టడం ఎంతవరకు సరైంది? బాధ్యులైన అధికారుల్ని వదిలేసి కేవలం చంద్రబాబునాయుడే లక్ష్యంగా జగన్ సర్కార్ కుట్రపూరితంగా వ్యవహరించడం కక్షపూరితం కాదా అని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

## రాజకీయపార్టీకి వచ్చిన విరాళాల్ని అవినీతి సొమ్ముగా చూపే ప్రయత్నం

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి అని 20 నెలల క్రితమే ఈ ప్రభుత్వ విభాగమైన సీఐడీ కేసు నమోదు చేసి, దాదాపు 30 మందిని అరెస్ట్ చేసింది. వారితో పాటు ఎందరినో విచారించింది. కొందరి బ్యాంక్ ఖాతాలు పరిశీలించారు. కానీ చివరకు ఒక్క రూపాయి ఫలానా వారి అకౌంట్ కు వెళ్లిందని నిరూపించలేకపోయారు. చివరకు సీఐడీ అభియోగాలు మోపిన వారందరికీ హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాలను వెంటనే విడుదల చేయాలని కూడా న్యాయస్థానం ఆదేశించింది. అంతా అయిపోయాక మరలా ఇప్పుడు అదే వ్యవహారాన్ని బయటకుతీసి, చంద్రబాబు నాయుడిపై బురదజల్లే ప్రయత్నం మొదలెట్టింది జగన్ రెడ్డి అతని పరివారం.

వేలకోట్ల అవినీతి అని.. వందల కోట్లు చంద్రబాబుకు వెళ్లాయని.. వాళ్లకు డబ్బులు వెళ్లాయి..వీళ్లకు వెళ్లాయని నానా యాగీ చేసిన వారు చివరకు సిగ్గు, శరం లేకుండా ఒక రాజకీయపార్టీకి వచ్చిన విరాళాల సొమ్మని అవినీతి సొమ్ముగా చూపేందుకు కిందామీదా పడుతున్నారు. ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి తీసుకున్న సమాచారాన్ని న్యాయ స్థానాల ముందు పెట్టే దుస్థితికి జగన్ రెడ్డి.. అతని ప్రభుత్వం.. వచ్చిందంటే ఎంతగా దిగజారిపోయిందో ప్రజలు అర్థం చేసుకోవాలని ధూళిపాళ్ల అన్నారు.

## సీమెన్స్ సంస్థకు సంబంధంలేదని చేస్తున్న ఆరోపణ కూడా సత్యదూరమే

సుమన్ బోస్ తర్వాత సీమెన్స్ సంస్థకు ఇండియా హెడ్ గా వచ్చిన మాథ్యూస్ అనే వ్యక్తి, గతంలో ఈడీకి (ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) సెక్షన్ -50 కింద ఒక స్టేట్ మెంట్ ఇచ్చారు. దానిలో ఆయనేం చెప్పారంటే.. మాకు డిజైన్‌టెక్ సంస్థతో 2011 నుంచి భాగస్వామ్యం ఉంది. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో మేం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలు చేపట్టినా డిజైన్‌టెక్ సంస్థ మాకు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఆ సంస్థ ద్వారానే మేం ఏపీలో ప్రాజెక్ట్ అమలు చేశాం అని చెప్పారు. ఇంత స్పష్టంగా మాథ్యూస్ ఇచ్చిన స్టేట్ మెంట్ కనిపిస్తుంటే, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తో సీమెన్స్ కు.. సీమెన్స్ సంస్థతో డిజైన్ టెక్ కు సంబంధంలేదని జగన్ రెడ్డి....సీఐడీ చెప్పడం దుష్ప్రచారం కాదా? అలానే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటులో భాగంగా ఏపీ ప్రభుత్వం నుంచి తమ సంస్థకు రూ.90కోట్లు అందాయని కూడా ఈడీకి మాథ్యూస్ వాంగ్మూలం ఇచ్చారు. మాథ్యూస్ చెప్పింది ఏదీ వైసీపీ ప్రభుత్వానికి... సీఐడీకి కనపడదని ధూళిపాళ్ల విమర్శించారు.

## సీమెన్స్ సంస్థ ఈడీకి ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై మంత్రి బుగ్గన ఏం సమాధానం చెబుతాడు?

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో రూ.3వేల కోట్లు దారి మళ్లాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి, బుర్రకథల బుగ్గన నిస్సిగ్గుగా నోటికొచ్చింది చెప్పాడు. మొత్తం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వ్యయమే రూ.3,300కోట్లు. దానిలో సీమెన్స్ సంస్థ గ్రాంట్ ఇన్ కైండ్ గా 90 శాతం వ్యయం భరిస్తుంది. 90 శాతం వ్యయం అంటే నిధులివ్వదు.. సాఫ్ట్ వేర్..ఇతర పరికరాలు అందిస్తుంది. అదే పద్ధతిని కేంద్రప్రభుత్వ సంస్థలైన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెయిల్, ఓఎన్జీసీ వంటివి.. ప్రపంచంలోని పలు సంస్థలు కూడా ఫాలో అయ్యాయి. అదే విధంగా ఏపీలో కూడా సాఫ్ట్ వేర్, పరికరాలు అందించామని చెప్పారు. ఈడీ ముందు ఇచ్చిన వాంగ్మూలంలో రూ.35కోట్లు సీమెన్స్ సంస్థకు వస్తే, రూ.1235 కోట్ల విలువైన సాఫ్ట్ వేర్ తాము ఏపీలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు అందించినట్టు చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అమలు పర్యవేక్షణ బాధ్యత అంతా సీమెన్స్ సంస్థదే. మొత్తం ప్రాజెక్ట్ లో నిజంగా అవినీతి జరిగితే ఆ సంస్థను వదిలేసి, పాలసీపరమైన నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబునాయుడు తప్పుచేశాడనడం రాష్ట్రప్రభుత్వ టెర్రరిజంలో భాగమే. దానిలో భాగమే మా నాయకుడి అక్రమ అరెస్ట్ అని ధూళిపాళ్ల ఆరోపించారు.

## అంచనా వ్యయం అకారణంగా పెంచారన్న ఆరోపణ అవాస్తవం

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించిన పరికరాలు, సాఫ్ట్‌వేర్ అంచనాల మదింపు బాధ్యతను తానే స్వయంగా కేంద్రప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైనింగ్ వారికి అప్పగించానని నాటి ప్రభుత్వంలో పనిచేసిన.. ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో కొనసాగుతున్న ప్రేమచంద్రారెడ్డి అనే అధికారి చెప్పారు. కేంద్రప్రభుత్వ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షణా కేంద్రాల్లోని పరికరాలు, సాఫ్ట్ వేర్ ను పరిశీలించి.. అంచనాలు మదించి..దానికి సంబంధించిన నివేదికను కూడా అందించినట్టు చెప్పారు. ఆయనే మరలా నిధుల విడుదలకు సంబంధించిన ఫైనాన్షియల్ అండర్ టేకింగ్ ఒప్పందంపై తానే సంతకం పెట్టినట్టు ఈడీకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఆ ఒప్పందంలో డిజైన్ టెక్..సీమెన్స్ సంస్థలుకూడా సంతకాలు పెట్టాయని గంటా సుబ్బారావు అనే వ్యక్తి కేవలం సాక్షి సంతకమే పెట్టారని కూడా ఈడీకి ప్రేమచంద్రా రెడ్డి చెప్పారు. మొత్తం బాధ్యత తీసుకొని.. సంతకం పెట్టిన ప్రేమచంద్రారెడ్డిని విచారించకుండా. సాక్షి సంతకం పెట్టిన గంటాసుబ్బారావుని నిందితుడిని చేయడం జగన్ సర్కార్ కక్ష సాధింపులో భాగమనక ఏమనాలి? ప్రేమచంద్రా రెడ్డి పేరు కూడా ఎక్కడా సీఐడీ ఎఫ్.ఐ.ఆర్ లో లేదు. నిధుల విడుదలలో ప్రేమచంద్రా రెడ్డే ప్రధానంగా వ్యవహరించారు. ఆయనతో పాటు.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో కీలకంగా వ్యవహరించిన నీలం సహానీ, అజయ్ కల్లంరెడ్డి, ఐ.వై.ఆర్ కృష్ణారావులు కూడా నిందితుల జాబితాలో లేరు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలన్నీ నాడు టీడీపీ ప్రభుత్వంలో ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న అజయ్ కల్లంరెడ్డే పరిశీలించి, నిర్ణయం తీసుకున్నారని, అప్పుడు ఆయనతో పనిచేసిన పీవీ రమేశ్ అనే అధికారి చెప్పారు. అధికారులు ఎవరూ బాధ్యులు కానప్పుడు.. ముఖ్యమంత్రి, మంత్రులు ఎలా బాధ్యులు అవుతారని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

## ఈ ముఖ్యమంత్రి సైకోనో... ఉన్మాదో.. ప్రజలే అర్థం చేసుకోవాలి

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో ఏమీ జరక్కపోయినా.. కావాలనే చంద్రబాబునాయుడి పై కక్షతోనే ఈ ప్రభుత్వం.. ఈ ముఖ్యమంత్రి ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపారనే వాస్తవం ప్రజలు తెలుసుకోవాలి. జగన్ రెడ్డి చేస్తున్న వేల కోట్ల దోపిడీని తాము, తమ అధినేత ప్రశ్నిస్తున్నామనే ఈ విధంగా తప్పుడు కేసుల్ని తెరపైకి తెస్తున్నాడు. చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయక ముందే తెలుగుదేశంపార్టీ జగన్ రెడ్డి అవినీతి..దోపిడీని ఆధారాలతో సహా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు మొదలెట్టింది. చంద్రబాబునాయుడు రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని ఆరాటపడితే, జగన్ రెడ్డేమో గంజాయి, డ్రగ్స్ కు యువశక్తిని బలిపెట్టే స్థితికి వచ్చాడు. ఇలాంటి వ్యక్తి ని ఉన్మాది అంటారో.. సైకో అంటారో.. ఆర్థిక ఉగ్రవాది అంటారో ప్రజలే నిర్ణయించుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు.

చైతన్యరథం

## షెల్ కంపెనీలు, క్విడ్ ప్రోకో, ఇన్‌సైడ్ ట్రేడింగ్...

# వీటికి కేరాఫ్ అడ్రస్ జగన్: నిమ్మల

- టీడీపీతో పోలిస్తే సగంకూడా కార్యకర్తలు లేని వైసీపీ..విరాళాల సేకరణలో అగ్రస్థానంలో ఎలా నిలిచింది
- విరాళాలిచ్చే కంపెనీలకే నీ ప్రభుత్వంలో ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రయోజనాలు ఎందుకు దక్కుతున్నాయి, ఇది క్విడ్ ప్రోకో కాదా
- తెలుగుదేశం పార్టీ పుట్టుక.. వైసీపీ మాదిరిగా అవినీతి నుంచి, అక్రమార్జన నుంచి జరిగింది కాదు
- రాష్ట్రవ్యాప్తంగా 60లక్షలకు పైగా క్రియాశీల కార్యకర్తల ద్వారా పార్టీకి సభ్యత్వ రుసుముల నిధులు వచ్చాయి.
- తప్పుడు సమాచారంతో.. అటు న్యాయస్థానాల్ని, ఇటు ప్రజల్ని నమ్మించేందుకు జగన్ రెడ్డి తాపత్రయపడుతున్నాడు
- టీడీపీకి వచ్చిన విరాళాల సొమ్ముని అవినీతి సొమ్ము అని చెప్పడం జగన్ రెడ్డి లాంటి అవినీతి పరుడికే చెల్లింది



అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెల్ కంపెనీలు, క్విడ్ ప్రోకో, ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన జగన్‌రెడ్డి... చంద్రబాబునాయుడిపైనా, టీడీపీపైనా బురదజల్లడం సిగ్గు చేటని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. అవినీతి నుంచి పుట్టిన జగన్‌రెడ్డి పార్టీ, అవినీతి దోపిడీల కలయికగా నడుస్తున్న సాగుతున్న అతని ప్రభుత్వం..చంద్రబాబుపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ నుంచి టీడీపీకి వచ్చిన విరాళాల సమాచారం సేకరించి, ఆ సొమ్ముని అవినీతి సొమ్ముగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ, ప్రజల్ని నమ్మించేందుకు.. న్యాయస్థానాల్ని మోసగించేందుకు జగన్‌రెడ్డి తాపత్రయపడుతున్నాడని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో.. మొత్తంగా ఆ ప్రాజెక్ట్ అమల్లో నాటి టీడీపీ ప్రభుత్వం.. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రూ.3,300 కోట్ల అవినీతికి పాల్పడ్డారని నిన్నటి వరకు దుష్ప్రచారం చేసిన జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం.. నేడు రూ.27కోట్ల అవినీతి జరిగిందని న్యాయస్థానాల్లో చెప్పే దుస్థితికి వచ్చాయి. చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపి 28రోజులైనా ఆయనపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు లేక, చివరకు దిక్కుతోచని స్థితిలో పడిన జగన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీకి వచ్చిన విరాళాలను అవినీతి సొమ్ముగా చూపే ప్రయత్నం చేస్తున్నాడు. ఇంతగా దిగజారిన ఈ ముఖ్యమంత్రిని, అతనికి ఊడిగం చేస్తున్న విచారణ సంస్థల్ని ఏమనాలి? దేశంలోని రాజకీయ పార్టీలకు ఆ పార్టీ విధానాలు.. పద్ధతులు నచ్చిన వ్యక్తులు.. సంస్థలు.. వ్యవస్థలు విరాళాలు ఇవ్వడం అనేది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయమే. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా నచ్చిన పార్టీలకు విరాళాలు ఇస్తుంటారు. ఆ బాండ్స్ ద్వారా వచ్చే సొమ్ము వివరాలను అన్ని రాజకీయపార్టీలు ఎప్పటికప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం ముందు ఉంచుతాయి. అలానే కార్యకర్తల సభ్యత్వాల ద్వారా వచ్చే రుసుము, చెక్కులు.. నగదు రూపంలో వచ్చే సొమ్ము వివరాలను కూడా అన్ని పార్టీలు బహిర్గతం చేస్తుంటాయి. అలా వచ్చిన సొమ్ముని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లో జరిగిన అవినీతి సొమ్ముగా చూపే పరిస్థితికి ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి వచ్చారంటే చివరకు వీళ్లు ఎంతగా దిగజారారో ప్రజలు అర్థం చేసుకోవాలని నిమ్మల అన్నారు.

### ఆ చెల్లింపులపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతాడు?

2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రెడ్డి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్ని రద్దుచేసి, రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి మేగా సంస్థకు పనులు అప్పగించాడు. పనులు పొందిన మేగా ఇంజనీరింగ్ సంస్థ 2020-21లో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌కు రూ.22 కోట్లు చెల్లించి, దాని ద్వారా వైసీపీకి విరాళంగా అందచేసింది. అంటే పోలవరం పనులు దక్కించుకున్నందుకు క్విడ్ ప్రోకో భాగంగా మేగా సంస్థ సొమ్ములు జగన్ రెడ్డి పార్టీకి చేరవేసింది నిజం కాదా? దీనిపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతాడు? జిందాల్ స్టీల్స్ సంస్థ 2020-21లో ప్రుడెంట్ ట్రస్ట్ కు రూ.13 కోట్లు చెల్లించింది. దానికి ప్రతిఫలంగా వైసీపీ ప్రభుత్వం జిందాల్ స్టీల్స్ సంస్థకు ఈ ఏడాది ఫిబ్రవరిలో కడప ఉక్కు ఫ్యాక్టరీ కట్టబెట్టింది. ఈ విధంగా ఇచ్చిపుచ్చుకోవడాన్ని క్విడ్ ప్రోకో అనక ఏమంటారో ముఖ్యమంత్రి చెప్పాలి.

విశాఖపట్నం వైసీపీ ఎంపీ ఎం.వీ.సత్యనారాయణ గతంలో మొత్తం రూ.11కోట్లను రెండు దఫాల్లో ప్రుడెంట్ ట్రస్ట్ కు విరాళంగా అందించారు. అనాడు సత్యనారాయణ ఆ మొత్తం ఇవ్వబట్టే... నేడు జగన్ రెడ్డి అతనికి విశాఖపట్నంలో దోచుకునే అవకాశం కల్పించారు. హెటిరో డ్రగ్స్ సంస్థకు విశాఖపట్నం జిల్లాలోని నక్కపల్లిలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యను వైసీపీ ప్రభుత్వం చక్కబెట్టింది. అందుకు కృతజ్ఞతగా ఆ సంస్థ, ప్రుడెంట్ ట్రస్ట్ కు రూ.10కోట్లు విరాళంగా అందించింది. గుంటూరు, విశాఖపట్నంలో శుభగృహ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యే శంకర్రావు గతంలో వైసీపీకి రూ.1.35కోట్లు విరాళంగా ఇచ్చింది నిజంకాదా? దానికి ప్రతిగా జగన్ రెడ్డి అతనికి ఇసుక రీచ్ లు కట్టబెట్టింది వాస్తవం కాదా? ఈ విధంగా లెక్కాపత్రం లేకుండా తన పార్టీకి వస్తున్న విరాళాలపై, అవి అందిస్తున్న వ్యక్తులు, సంస్థలపై జగన్ రెడ్డి నోరు విప్పగలడా అని నిమ్మల ప్రశ్నించారు.

### తెలుగుదేశం పార్టీ ... వైసీపీలా అవినీతి, అక్రమార్జన నుంచి పుట్టలేదు

తెలుగుదేశం పార్టీ.. వైసీపీ మాదిరిగా అవినీతి సొమ్మునుంచి.. అక్రమార్జన నుంచి.. ప్రజల సొమ్ము కొట్టేసినవ్యక్తుల మద్దతుతో పుట్టలేదు. తెలుగుదేశం పార్టీలో చేరే ప్రతి ఒక్కరూ నిర్ణీత సభ్యత్వ రుసుము చెల్లించాకే పార్టీలో చేరతారు. అలా చెల్లించేందుకు సభ్యత రుసుముగా తొలుత పదిరూపాయలు నిర్ణయిస్తే..నేడు అది వంద రూపాయలు అయ్యింది. క్రియాశీలక సభ్యత్వం పొందాలనుకునే సభ్యులు ఎవరైనా తెలుగుదేశం పార్టీకి రూ.100లు చెల్లించాల్సిందే. అలా 2014-16 మధ్యకాలంలో 52 లక్షల మంది క్రియాశీల సభ్యత్వం తీసుకుంటే, తద్వారా రూ.52 కోట్ల సొమ్ము తెలుగుదేశం ఖాతాలోకి వచ్చింది. 2016-17లో మరలా సభ్యత్వాల రెన్యువల్ ద్వారా 60 లక్షల మంది సభ్యులుగా చేరితే, పార్టీకి రూ.60కోట్లు వచ్చాయి. అలానే 2017-18లో పార్టీలో క్రియాశీల సభ్యులుగా చేరిన వారి ద్వారా రూ.కోటి 70 లక్షలు పార్టీకి వచ్చాయి. 2018-19లో ఆ విధంగానే పార్టీకి రూ.43లక్షలు వచ్చాయి. ఈ విధంగా వచ్చిన నిధులన్నీ పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదుకు చెల్లించిన రుసుము రూపంలో వచ్చినవే. ఈ విధంగా ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ అకౌంట్ కు వచ్చిన సొమ్ము మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 1300 బ్యాంక్ ఖాతాల ద్వారా, పారదర్శకంగా వచ్చింది. ఇంత స్పష్టంగా, బహిరంగంగా కార్యకర్తల నుంచి పార్టీకి వచ్చిన సొమ్ముని జగన్ రెడ్డి.. అవినీతి సొమ్ముగా చూపే ప్రయత్నం చేస్తున్నాడంటే.. అతన్ని ఏమనాలని నిమ్మల ప్రశ్నించారు.

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల సభ్యత్వాల ద్వారా వచ్చే సొమ్ము తప్ప ఇతరమార్గాల్లో ఎక్కడా ..ఎప్పుడూ ఒక్కరూపాయి కూడా రాలేదు. 2018లో పాలకొల్లు నియోజకవర్గంలో లక్షా 03వేల మంది తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకుంటే, రూ.కోటి 03 లక్షలు నేనే స్వయంగా టీడీపీ అకౌంట్ కు పంపించాను. ఇలా ఆంధ్రాతో పాటు తెలంగాణ నుంచి తెలుగుదేశంపార్టీకి వచ్చే విరాళాలపై తప్పుడు లెక్కలు చెప్పడం ఈ అవినీతి ముఖ్యమంత్రికి, దోపిడీ ప్రభుత్వానికే చెల్లింది. వైసీపీ ప్రభుత్వానికి.. ముఖ్యమంత్రికి అంటే మతిలేదు. కానీ ఏఏజీగా (అడిషనల్ అడ్వకేట్ జనరల్) ఉన్న వ్యక్తే న్యాయస్థానాలను తప్పుపట్టేలా వ్యవహరించడాన్ని ఏమనాలి? పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రభుత్వ న్యాయవాదిగా, ప్రభుత్వం నుంచి ప్రజల సొమ్ముని జీతం తీసుకుంటున్నారు గానీ..వైసీపీ నుంచి.. జగన్ రెడ్డి నుంచి జీతం తీసుకోవడంలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రభుత్వం చేసిన విచారణ, సేకరించిన ఆధారాలను న్యాయస్థానాల ముందు ఉంచాలిగానీ, ఇలా ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ నుంచి తీసు కున్న సమాచారంతో ప్రజల్ని, న్యాయమూర్తుల్ని తప్పుదారి పట్టించే చర్యలు మానుకోవాలి. వైసీపీ ఏజెంట్ మాదిరిగా ఏఏజీ వ్యవహరిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కార్యకర్తల ద్వారా వచ్చిన సొమ్ముని తిరిగి కార్యకర్తల సంక్షేమానికి వినియోగించాలన్న ఉత్తమమైన ఆలోచన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేశారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ రుసుము రూపంలో పార్టీకి వస్తున్న సొమ్ముని వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కార్యకర్తల సంక్షేమానికే వినియోగించేలా లోకేశ్ ప్రణాళికలు అమలు చేశారు. అలా ఖర్చుపెట్టిన సొమ్ము వివరాలు మొత్తం ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం ముందు ఉంచుతున్నాము. అవినీతి పరుడికి అందరూ అవినీతి పరుల్లానే కనిపిస్తారు. కార్యకర్తల కష్టార్జితంతో పార్టీకి అందిస్తున్న విరాళాలను కూడా అవినీతి సంపాదనగా ముద్రవేయడం జగన్‌రెడ్డి వక్రబుద్ధికి నిదర్శనమని నిమ్మల దుయ్యబట్టారు.

### విరాళాల సేకరణలో ప్రాంతీయ పార్టీల్లో వైసీపీ అగ్రస్థానంలో ఎలా నిలిచిందో జగన్‌రెడ్డికే తెలియాలి

టీడీపీ కార్యకర్తలు కష్టపడి సంపాదించిన సొమ్ముతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే... ఆ సొమ్ముని అవినీతి సొమ్ముగా చూపుతున్న జగన్ రెడ్డి, అతని అవినీతి ప్రభుత్వం.. వైసీపీకి వస్తున్న పార్టీ విరాళాలపై సరైన వివరాలు వెల్లడించగలదా? దేశంలోని జాతీయ పార్టీలకు ధీటుగా ప్రాంతీయ పార్టీ అయిన వైసీపీకి విరాళాలు ఎలా వస్తున్నాయో, తన పార్టీ విరాళాల సేకరణలో జాతీయ స్థాయిలో 5వ స్థానంలో ఎలా ఉందో జగన్ రెడ్డి చెప్పాలి. విరాళాల సేకరణలో ప్రాంతీయ పార్టీల్లో వైసీపీ అగ్రస్థానంలో ఎలా ఉందో, ఆ పార్టీకి వచ్చే నిధులన్నీ సక్రమంగానే వస్తున్నాయని జగన్ రెడ్డి చెప్పగలడా? ఈ స్థాయిలో వైసీపీకి విరాళాలు ఎలా వస్తున్నాయి... ఆ పార్టీ ఏమైనా తెలుగుదేశం పార్టీలాగా సభ్యత్వ రుసుముల ద్వారా కార్యకర్తల నుంచి విరాళాలు పొందుతోందా అంటే అదీ లేదు. టీడీపీకి ఉన్నన్ని కార్యకర్తల సభ్యత్వాలు వైసీపీకి లేవు. సభ్యత్వాలు లేకుండా, విరాళాల సేకరణలో జాతీయ స్థాయిలో వైసీపీ 5వ స్థానంలో ఎలా నిలిచిందో, ఏ మార్గాల్లో తనకు పార్టీ ఫండ్ వస్తోందో జగన్ రెడ్డి చెప్పాలి. తన పార్టీకి వచ్చే విరాళాల వివరాలను జగన్ రెడ్డి ఎప్పటికప్పుడు సక్రమంగా ఎన్నికల కమిషన్ ముందు ఉంచుతున్నాడా అని నిమ్మల నిలదీశారు.

# దర్యాప్తును ప్రభావితం చేస్తోంది, సాక్షులను బెదిరిస్తోంది సీఐడీనే

- పొన్నవోలు ప్రభుత్వ ఏఏజీనా.. వైకాపా ఏఏజీనా?
- తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్ విమర్శలు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగకపోయినా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టి ఆయన బెయిల్ పిటిషన్‌ను కూడా అక్రమంగా అడ్డుకోవాలని కుట్ర పన్నుతున్నారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ విమర్శించారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై కోర్టులో అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వాదనలపై స్పందిస్తూ శుక్రవారం విజయ్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబునాయుడు దర్యాప్తును ప్రభావితం చేస్తారని... సాక్షులను బెదిరిస్తారని... కాబట్టి బెయిల్ పిటిషన్‌ను రద్దు చేయాలని ఏఏజీ కోరడం నిరాధారమన్నారు. ఎటువంటి ఆధారాలు చూపకుండా ఆరోపణలు చేయడం...సీఐడీకి, ఏఏజీకి అలవాటుగా మారింది. చంద్రబాబు సాక్షులను బెదిరిస్తారని చెబుతున్న పొన్నవోలు.. ఎవరిని ఎప్పుడు బెదిరించారో చెప్పాలి. సాక్షులను బెదిరించడం, కొట్టడం, చంపడం వైసీపీ నాయకత్వానికి తెలిసిన విద్య. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై దర్యాప్తు సంస్థ సీఐడీ మూడుసార్లు ప్రెస్‌మీట్లు పెట్టడం దర్యాప్తును ప్రభావితం చేయడం కాదా? సెప్టెంబర్ 13న వెలగపూడి సచివాలయంలో, 14న హైదరాబాద్‌లో, 17న ఢిల్లీలో ప్రెస్‌మీట్లు పెట్టారు. మూడు చోట్ల విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక నీళ్లు నమిలారు. చంద్రబాబుకు స్కిల్ డెవలప్‌మెంట్ నిధులు అందాయనే అధారాలు చూపమంటే...దర్యాప్తు జరుగుతుందంటారు. దర్యాప్తు ఎన్ని రోజులు జరుగుతుందంటే సమాధానం ఉండదు. ఢిల్లీ ప్రెస్‌మీట్‌లో సాక్షి పత్రికను తప్ప మిగిలిన తెలుగు మీడియాను ఎందుకు అనుమతించలేదు? చంద్రబాబు నాయుడు సాక్షులను బెదిరిస్తున్నారా? సీమెన్స్ మాజీ డైరక్టర్ సుమన్ బోస్‌ను విచారణ సమయంలో చంద్రబాబు పేరు చెప్పాలని బెదిరించింది సీఐడీ కాదా? తప్పుడు సాక్ష్యం చెప్పాలని మీరు బెదిరిస్తూ..ఆ నేరాన్ని చంద్రబాబుపై నెట్టాలని పొన్నవోలు విశ్వప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటి వరకు కుప్పిగంతులు వేసి కోర్టులో చీవాట్లు తిన్నది చాలు పొన్నవోలు? నువ్వు వైకాపా లాయర్ వా? లేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌వా? దర్యాప్తును ప్రభావితం చేయడంలో



సాక్షి పత్రిక పాత్రపై విచారణ చేయాలి. ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా నిత్యం తప్పుడు వార్తలు రాస్తూ....దర్యాప్తును, ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది సాక్షి పత్రికే అని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.



## షెల్ కంపెనీల ద్వారా రూ.27 కోట్లు కాదు కదా..

# 27 పైసలు కూడా రాలేదు

అమరావతి, చైతన్యరథం: సీఐడీ ఆరోపిస్తున్నట్టు 2016-17లో షెల్ కంపెనీల నుండి టీడీపీకి రూ.27 కోట్లు కాదుకదా.. 27 పైసలు కూడా రాలేదని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ పేర్కొన్నారు. కంటాక్స్ డిపార్ట్‌మెంట్ కు సమర్పించిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌లో 2016-17లో టీడీపీకి వివిధ కంపెనీల ద్వారా చట్టబద్ధంగా వచ్చిన విరాళాలు కేవలం రూ.27 లక్షలు మాత్రమేనని, ఇష్టానుసారం సున్నాలు కలిపేసి న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించే చర్యలు ఏఏజీ మానుకోవాలని హితవు చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో మరేఇతర పార్టీ చేయని విధంగా లక్షా39 వేలకోట్ల ఇన్సూరెన్స్ పాలసీ కవరేజ్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌పై చేస్తున్న నిరాధార ఆరోపణల్లో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం అంత అవినీతి.. ఇంత అవినీతి అని గగ్గోలు పెట్టాయని, కానీ నిన్న కోర్టులో ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన ఏఏజీ మాటలు విన్నాక జగన్ సర్కార్ స్కిల్ డెవల్‌మెంట్ కేసులో కొండను తవ్వి చివరకు ఎలుకను కాదు కదా.. ఎలుకతోకలోని వెంట్రుకను కూడా పట్టుకోలేక పోయారని తేలి పోయిందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. ముందు వేలకోట్ల అవినీతి అన్నారని.. తరువాత వందలకోట్లు కొన్ని షెల్ కంపెనీల ద్వారా తెలుగుదేశంపార్టీ ఖాతాల్లోకి నిధులు మళ్లించాయని చెప్పారని, చివరకు రూ.27 కోట్లు టీడీపీ ఖాతాకు వచ్చాయని అవినీతి బురదపత్రికలో రాసిందని చెప్పారు. వ్యక్తిగత ఆదాయ విషయాలైనా.. తెలుగుదేశంపార్టీ ఆర్థిక వ్యవహారాల్లోనైనా చంద్రబాబునాయుడు, లోకేశ్‌లు తొలినుంచీ ఎంతో పారదర్శకంగా వ్యవహరించారన్నారు. దేశంలో మరే రాజకీయ నాయకుడు చేయని విధంగా చంద్రబాబు, ఏటా తన మరియు తన కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలు, ఆఖరికి చిన్న పిల్లాడైన దేవాన్ష్ ఆస్తి వివరాలు కూడా గత ఎన్నో సంవత్సరాల నుంచి ప్రకటిస్తూ వస్తున్నారన్నారు. తన ఆస్తులు ప్రకటించాలని చంద్రబాబునాయుడిని ఎవరూ ఎప్పుడూ అడగ లేదని, ప్రజా నాయకుడిగా అది తన బాధ్యతని ఆయన భావించారని చెప్పారు. ఈవిధంగా ఏనాడైనా జగన్‌రెడ్డి.. ఆయన తండ్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి భావించారా? తమపై వస్తున్న ఆరోపణలకు స్వచ్ఛందంగా స్పందించి, వారికి.. వారి కుటుంబానికి ఉన్న ఆస్తులు వివరాలు ప్రకటించారా? అలా ప్రకటించలేరని,ఎందుకంటే వారి వద్ద ఉన్నదంతా కొట్టేసిన సొమ్మేనని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీపై ఆరోపణలు చేస్తున్నందున తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌ను మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ "కంపెనీల నుంచి నేరుగా చట్టబద్ధంగా తెలుగుదేశానికి వచ్చిన విరాళాల సొమ్ము 2016-17లో కేవలం రూ.27లక్షలు అయితే.. జగన్ రెడ్డి అతనికి ఊడిగం చేసే లాయర్లు షెల్ కంపెనీల నుంచి రూ.27 కోట్లు వచ్చాయని బురదజల్లుతున్నారు

2016-17లో ఓవరాల్‌గా(పార్టీ సభ్యత్వాలు.. డొనేషన్స్..ఇతరమార్గాల్లో) తెలుగుదేశంపార్టీకి వచ్చిన ఆదాయం:రూ.72,92,53,656లు.(డెబ్బైరెండుకోట్ల,తొంభై రెండు లక్షల, యాభైమూడువేల, ఆరు వందల యాభై ఆరు రూపాయలు). దానిలో సభ్యత్వాల ద్వారా వచ్చింది రూ.60,75,03,084లు. (అరవైకోట్ల డెబ్బై ఐదు లక్షల మూడువేల ఎనభై నాలుగు రూపాయలు) 60 లక్షలకు పైగా పార్టీ సభ్యులు... ఒక్కొక్కరు రూ.100లు చెల్లిస్తే వచ్చిన సొమ్ము ఇది. అలానే వివిధ రకాల వ్యక్తులు, సంస్థల నుంచి డొనేషన్ల రూపంలో వచ్చింది రూ.6,85,80,376లు. (ఆరుకోట్ల ఎనభై ఐదు లక్షల ఎనభైవేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయలు). పార్టీకి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ, రెంటల్ ఆదాయం మరియు ఇతరత్రా వచ్చిన ఆదాయం మొత్తం రూ.5,31,70,196లు. (ఐదు కోట్ల ముప్పై ఒక్క లక్షల డెబ్బై వేల నూట తొంభై ఆరు రూపాయలు) ఈ మొత్తం కలిపి రూ.72,92,53,656లు. 2016-17 సంవత్సరానికి చెందిన మొత్తం ఆదాయ వివరాలను పైసలతో సహా లెక్కకట్టి ప్రజలకు తెలియ చేస్తున్నాం.ఈ విధంగా వచ్చిన సొమ్ములో వివిధ షెల్ కంపెనీల ద్వారా తెలుగుదేశానికి రూ.27 కోట్లు వచ్చాయని జగన్ రెడ్డి అతని తాబేదార్లు ఆరోపిస్తున్నారు. కానీ వాస్తవంగా 2016-17లో కంపెనీస్ అకౌంట్స్ నుంచి చట్టబద్ధంగా నేరుగా తెలుగుదేశం పార్టీకి వచ్చిన సొమ్ము కేవలం రూ.27 లక్షలు మాత్రమే. కానీ ఈ ప్రభుత్వం న్యాయస్థానాల్లో దుర్మార్గంగా షెల్ కంపెనీల నుంచి అక్రమంగా రూ.27 కోట్లు వచ్చాయని ఆరోపిస్తోంది మా పార్టీకి ఏఏ మార్గాల్లో ఎంతెంత సొమ్ము వచ్చిందనే వివరాలను ఇన్ కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌కు, ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా తెలియచేశాం. కానీ ఈముఖ్యమంత్రి,...అతనికి ఊడిగంచేసే కొందరు న్యాయ వాదులు ఇష్టమొచ్చినట్టు సున్నాలు చుట్టేసి అంతొచ్చాయి.. ఇంతొచ్చాయి అంటే కుదరదు.

అలానే 2015-16లో టీడీపీకి వచ్చిన విరాళాలను పరిశీలిద్దాం... 2015-16తో తెలుగు దేశం పార్టీకి వచ్చిన మొత్తం ఆదాయం కేవలం రూ.15,97,81,421లు. (పదిహేను కోట్ల తొంభై ఏడు లక్షల, ఎనభైఒక్కవేల, నాలుగువందల ఇరవై ఒక్క రూపాయలు) ఆ సంవత్సరం సభ్యత్వాలు పెద్దగా నమోదు కానందున ఆదాయం గణనీయంగా తగ్గింది.

ఈ లెక్కలన్నీ ఇంత కచ్చితంగా కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటే... గురువారం ప్రభుత్వ న్యాయవాది ఎక్కడ చంద్రబాబుకి బెయిల్ వస్తుందో అన్న భయంతో.. చంద్రబాబు తప్పుచేశాడని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చివరకు పార్టీకి వచ్చిన విరాళాలు, సభ్యత్వ రుసుములపై సైతం అవినీతి మరక అంటించే ప్రయత్నం చేశాడు. ఏదో ఒకటి చెప్పి.. బురద జల్లితే ఇంకొన్నాళ్లు చంద్రబాబు జైల్లోనే ఉంటారని ఈ ఎత్తు గడకు పాల్పడ్డాడు.

పార్టీకి వచ్చిన ఆదాయంలో అధికభాగం దేశంలో మరే ఇతర పార్టీ ఖర్చు చేయని విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఖర్చుచేస్తోంది.

మా పార్టీ తరుపున 2016-17లో క్రియాశీల సభ్యత్వాలు పొందిన 69,67,014మంది కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ప్రీమియం కింద న్యూఇండియా అష్యూరెన్స్ కంపెనీకి చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం అక్షరాలా రూ.10,45,05,871లు చెల్లించడం జరిగింది. 10కోట్ల45 లక్షల సొమ్ము కార్యకర్తల ఇన్సూరెన్స్ ప్రీమియం కింద భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ ఇంతవరకు చెల్లించలేదు. మొత్తంగా 69 లక్షల కార్యకర్తలకు రూ.10కోట్ల45లక్షల ప్రీమియం చెల్లించి, రూ.లక్షా 39వేలకోట్ల విలువైన ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. దేశ చరిత్రలో ఏ పార్టీ అయినా తన కార్యకర్తల సంక్షేమం కోసం ఇంత పెద్ద మొత్తంలో రూ.లక్షా 39 వేలకోట్ల విలువైన పాలసీ చేసిందా? ప్రతి ఒక్క సభ్యుడికి రూ.2లక్షల విలువైన ఇన్సూరెన్స్ వర్తించే విధంగా, 69లక్షల మంది సభ్యులకు రూ.లక్షా39 వేలకోట్లకు పాలసీ చేయడం జరిగింది. కార్యకర్తలను కుటుంబసభ్యులతో సమానంగా భావిస్తూ ఇంత చేస్తున్న తెలుగుదేశం పార్టీపై నింద లేస్తావా జగన్ రెడ్డి? తెలుగుదేశానికి చిన్న అవినీతి మరక అంటించడం జగన్ రెడ్డి తరం కాదు.

### తనపార్టీ కార్యకర్తలకోసం కనీసం ఎప్పుడైనా రూపాయి సాయం చేశానని జగన్‌రెడ్డి చెప్పగలడా?

జగన్ రెడ్డి గానీ, అతని పార్టీలో మరెవరైనా గానీ కార్యకర్తల సంక్షేమం కోసం ఒక్క పైసా ఖర్చుచేశామని చెప్పుకునే ధైర్యం ఉందా? ఇన్సూరెన్స్ చెల్లింపులే కాదు.. ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ద్వారా టీడీపీ కార్యకర్తలతో పాటు ప్రజలకు కూడా మా పార్టీ ఎంతో సేవచేస్తోంది. ఈ విధంగా తన తండ్రి పేరుతో జగన్ రెడ్డి ఏనాడైనా ఒక్క కుటుంబానికైనా సాయం చేశాడా? వేలకోట్ల అవినీతిసొమ్ము మింగిన జగన్ రెడ్డి, కనీసం ఒక్క వెయ్యి రూపాయలైనా తన పార్టీ కార్యకర్తల మేలుకోసం ఖర్చు చేశాడా? ఊరికొక ప్యాలెస్ నిర్మించుకోవడంపై ఉన్న మోజులో సగమైనా.. ఏ ఊరిలో అయినా ఒక కార్యకర్త గూడు నిలబెట్టడానికి సాయం చేయడంపై చూపాడా? జగన్ రెడ్డికి చేతనైతే కార్యకర్తల సంక్షేమం ఏ విధంగా చేపట్టాలో తెలుగుదేశం పార్టీని చూసి నేర్చుకోవాలి. అంతేగానీ కొన్ని లక్షల మంది కార్యకర్తలను సొంత కుటుంబసభ్యుల్లా భావించి వారి మేలుకై కొన్ని కోట్లు ఖర్చుచేస్తున్న పార్టీపై నిందలు మోపకు.

పార్టీకి వచ్చే విరాళాలపై సీఐడీ ఇదివరకే చంద్రబాబుని ప్రశ్నించిందని.. చంద్రబాబు సమాధానంతో సదరు అధికారులు చేతులెత్తేశారని ఏఏజీకి తెలియదా?

పొన్నవోలు సుధాకర్ రెడ్డి అరుపులు ...కేకలతో న్యాయస్థానాల్లో వితండవాదం చేయడం కాదు. ఆయనకు జగన్ రెడ్డిపై అంత మోజే ఉంటే, నల్లకోటు తీసేసి వైసీపీ కండువా వేసుకొని తిరగొచ్చు. తానొక అడిషనల్ ఏజీ అన్న విషయం ఆయన మర్చి పోతే ఎలా? తమ పార్టీకి సంబంధించిన ఫైనాన్షియల్ ఆడిట్ రిపోర్ట్స్ మొత్తం ఎప్పుడో సీఐడీకి కూడా ఇవ్వడం జరిగింది . సీఐడీ రెండురోజులు చంద్రబాబుని తమ కస్టడీలో ఉంచుకొన్నప్పుడు ఆయన్ని పార్టీ విరాళాలపై కూడా ప్రశ్నించిందనే విషయం అడిషనల్ ఏజీ సుధాకర్ రెడ్డికి తెలుసు. అప్పుడే చంద్రబాబు చాలా స్పష్టంగా స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలు చేసిన ఏ ఒక్క కంపెనీ నుండి అయినా తమ పార్టీకి ఒక్కరూపాయి విరాళం వచ్చినట్లు నిరూపించే ఆధారాలుంటే బయటపెట్టాలని కోరారు. దాంతో అప్పుడే సీఐడీ అధికారులు చేతులెత్తేశారు. అప్పుడే అయిపోయిన విషయాన్ని మరలా కోర్టు ముందుకు తెచ్చి... మరలా విచారించాలని చెప్పడం కేవలం కేసు విచారణను సాగదీయడానికి చేస్తున్న కాలయాపనే. ఏదో ఒకటి చేసి చంద్రబాబుని ఎక్కువకాలం జైల్లో ఉంచకపోతే, ప్రజల ముందు జగన్ రెడ్డి.. అతని ప్రభుత్వ ఆటలు సాగవు కదా! రాష్ట్రప్రజలందరూ ఈ వాస్తవాలు తెలుసుకొని, జగన్ రెడ్డి కి తగిన విధంగా బుద్ధిచెప్పాలి. తాము వెల్లడించిన వివరాలు తప్పు అని రుజువు చేయగల ధైర్యం వైసీపీవారికి ఉందా?" అని పట్టాభిరామ్ సవాల్ విసిరారు.

---

# బీజేపీ కలిసివస్తుందని ఆశిస్తున్నా: పవన్

- ఎన్డీయే నుంచి జనసేన బయటికి వచ్చేసినట్టు ప్రచారం
- బీజేపీ హైకమాండ్ తో సత్సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికీ టచ్ లోనే ఉన్నామని వెల్లడి
- ప్రత్యేక పరిస్థితుల్లో టీడీపీతో పొత్తు ప్రకటన చేశామని స్పష్టీకరణ

మంగళగిరి:ఎన్డీయే నుంచి జనసేన బయటికి వచ్చినట్టు జరుగుతున్న ప్రచారాన్ని జనసేనాని పవన్‌కల్యాణ్ ఖండించారు.2024ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేయాలనేది తన ఆకాంక్ష అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో టీడీపీతో పొత్తుపై ప్రకటన చేశామన్నారు. మాతో పాటు బీజేపీ కూడా కలిసి వస్తుందని ఇప్పటికీ భావిస్తున్నానన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనేది తన అభిప్రాయమని స్పష్టంచేశారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కేంద్ర నాయకత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని స్పష్టం చేశారు. వారితో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని, ఏదైనా కీలక అంశం ఉంటే తప్పక చెబుతామని వెల్లడించారు. తాము ఎన్డీయే నుంచి బయటికి వచ్చామని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పవన్ మండిపడ్డారు. మేం ఎవరితో ఉండాలి, ఎవరితో ఉండకూడదు అనే విషయం మాపార్టీ అంతర్గత విషయం... ఈ వ్యవహారంతో వైసీపీకి సంబంధం లేదు అని స్పష్టం చేశారు. ఇటీవల ఎన్డీయే కూటమి సమావేశంలో నేను కూడా పాల్గొన్నాను. ప్రధానిగా మరోసారి నరేంద్ర మోదీనే ఉండాలన్న నిర్ణయాన్ని మేం కూడా స్వాగతించాం. ఎన్డీయేకు సంపూర్ణ మద్దతు ఇచ్చాం. రాష్ట్రంలో ఓటు చీలకూడదని మొదటి నుంచి చెబుతూనే ఉన్నాను. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాని ఆయన నివాసంలో కలిసినప్పుడు కూడా ఇదేచెప్పాను అని పవన్ వెల్లడించారు. రాజకీయ పార్టీ ప్రథమ కర్తవ్యం ప్రజలకు న్యాయం చేయడమేనని స్పష్టం చేశారు. నాది బహిరంగంగా మాట్లాడే మనస్తత్వం... బీజేపీ వారు మరో రకంగా వ్యక్తపరుస్తారు అంటూ పవన్ వివరణ ఇచ్చారు. మొన్న పొత్తు ప్రకటన తర్వాత వైసీపీ పోతుంది అనే ఆనందం కలిగింది. వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని స్థాపిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రత్యేక పరిస్థితుల వల్లే టీడీపీతో పొత్తు ప్రకటన చేయాల్సి వచ్చింది

నేను మంగళగిరిలోని మా పార్టీ కార్యాలయానికి వచ్చేందుకు హైదరాబాద్ నుంచి బయల్దేరాను. కానీ అన్యాయంగా విమానం ఆపేశారు. రోడ్డు మార్గంలో వస్తుంటే సరిహద్దుల వద్ద ఆపేశారు. ఈ పరిస్థితులు చూశాక తప్పనిసరి పరిస్థితుల్లో రాజమండ్రి జైల్లో చంద్రబాబును కలిశాక... నారా లోకేశ్, బాలకృష్ణ సమక్షంలో పొత్తు ప్రకటన చేయాల్సి వచ్చింది. అయితే కేంద్ర పెద్దలతో సంప్రదించకుండా పొత్తు ప్రకటించాను. ఇప్పటికీ వైసీపీ వ్యతిరేక ఓటు



చీలకూడదనేది నా అభిమతం. మాతో పాటు బీజేపీ కూడా కలిసి వస్తుందని ఇప్పటికీ భావిస్తున్నాం. గతంలోనే జనసేన, బీజేపీ సమన్వయం కోసం కమిటీలు ఉన్నాయి. కొన్ని అంశాలలో ఇరు పార్టీల నేతలు కలిసి కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే విధంగా ఇప్పుడు టీడీపీ, జనసేనలను సమన్వయం చేసేలా కమిటీ వేశాం. జనసేన-టీడీపీ సమన్వయ కమిటీ ఏర్పాటుపై పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో కమిటీ వేశామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇందులో జనసేన తరఫున బి.మహేందర్ రెడ్డి, కందుల దుర్గేష్, కె.గోవిందరావు, పాలవలస యశస్వి, టి.బొమ్మిడి నాయకర్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. జనసేన పార్టీ సొంత ఆలోచన ఉన్న పార్టీ అని పవన్ స్పష్టం చేశారు. తమ పార్టీకి సొంతంగా నిర్ణయాలు తీసుకునే హక్కు, స్వేచ్ఛ ఉన్నాయని అన్నారు. తమ పార్టీకి కూడా ఓటింగ్ షేర్ ఉందని వివరించారు.

కృష్ణా జిల్లాలో జరిగిన వారాహి యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. కైకలూరు, మండవలి ప్రాంతాల్లో కాంటూరుకు సంబంధించిన సమస్యలు నా దృష్టికి తెచ్చారు. విష వాయువులు, వ్యర్థాలు కొల్లేరులో వస్తున్న పరిస్థితి. మచిలీపట్నంలో నిర్వహించిన జనవాణిలో ప్రజలు అనేక సమస్యలు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేతకానితనం కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరంగా మారాయి. రైతులు, చేనేత కార్మికులు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకున్నా.. ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోని పరిస్థితి. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు కేంద్రం నుంచి జీతాలు, సౌకర్యాలు అందుతాయి. చట్టం, న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కొంతమంది పని చేస్తున్నారు. వైసీపీ వాళ్లకు రాజ్యాంగ ఉల్లంఘన అనేది సహజ లక్షణంగా మారింది. నన్ను నా కార్యాలయానికి రాకుండా ఏపీలో అడ్డుకున్న పరిస్థితి. ఇటువంటి అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం. వారిపై చర్యలు తీసుకోవాలని కోరతాం' అని పవన్ చెప్పుకొచ్చారు. పొత్తులు, కూటమిలో భాగంగా ఎవరితో ఎలా వెళతాం.. పొత్తు పెట్టుకుంటామో వైసీపీకి ఎందుకు? మీరు ఢిల్లీ వెళ్లి ఏపీకి న్యాయం చేయమని అడగాలి అంతే. వాటిపై దృష్టి పెట్టి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయడంపై సీఎం వైఎస్ జగన్ రెడ్డి దృష్టి పెట్టాలి. మా మీద అవాకులు, చవాకులు పేలడం వల్ల ప్రయోజనం ఏమిటి అని పవన్ ప్రశ్నించారు.

# అవినీతి వైసీపీ చెత్తను ఊడ్చేయడం తథ్యం.. టీడీపీ నేతల ఉద్ఘాటన

## చంద్రబాబుకు మద్దతుగా 24వ రోజూ కొనసాగిన దీక్షలు



అమరావతి చైతన్యరథం: రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయింది.. పోలీస్ వ్యవస్థను జగన్ తన ప్రైవేటు సైన్యంలా మార్చుకుని వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నాడు.. అర్ధరాత్రి దొంగల్లా వచ్చి టీడీపీ నాయకుల్ని అరెస్టు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులు, పరదాలు చాటున తిరుగుతున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రికార్డులకెక్కాడు.. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నా ధైర్యంగా దర్జాగా ప్రజల్లో



తిరిగారు.. అ అక్కసుతోనే తప్పుడు కేసు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారు.. వైకాపా ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలు అంతమయ్యేరోజు త్వరలోనే ఉందని, అవకాశం కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో జగన్ పార్టీకి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వనున్నారని టీడీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైకాపాను గద్దె దింపే వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ మేరకు 'బాబుతో నేను' దీక్షల్లో భాగంగా 24వ



రోజు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక డీలక్స్ సెంటర్ నుండి కోటిపల్లి బస్టాండ్ వరకు రోడ్డు మీద పేరుకుపోయిన చెత్తను ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ నేతలు రేపాకుల శ్రీనివాస్, దర్శిత్‌ల నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి పోలీసులు దీక్ష భగ్నం చేసి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో 33వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం తపాలా కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు.. చంద్రబాబు నాయుడు కి మద్దతుగా పోస్ట్ కార్డులను పంపించి సంఘీభావం తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం



జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కటకటాలు ఏర్పాటు చేసి, చేతికి సంకెళ్లు ధరించి నల్ల బెలూన్‌లతో నిరసన తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పాణ్యంలో గౌడ సోదరుల అధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. వారికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ సంఘీభావం తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర



అధ్యక్షుడు ఈటె స్వామిదాసు అధ్వర్యంలో మోకాళ్ళపై అర్ధ నగ్నంగా నిలబడి నిరసన తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఇంచార్జి ఆర్.జితేంద్ర గౌడ్ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నాయీ బ్రాహ్మణ సోదరులు అరగుండు, అర మీసంతో నిరసన తెలిపారు. రాజోలు నియోజకవర్గంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్వర్యంలో మోకాళ్ళపై కూర్చుని నిరసన తెలిపారు. బాబుతో నేను కరపత్రాలను ప్రతీ ఇంటికి పంచారు.

కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు అధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. అదోని నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు అధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. గంగపుత్రులు పడవలో వలతో చేపలు పడుతున్న వేషధారణలో వచ్చి నిరసన తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అద్దంకి మండలం కొంగపాడు మీదుగా మనికేశ్వరం గ్రామంలోని శివాలయం వరకు సాగింది. మనికేశ్వరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి పూలమాలవేసి నివాళులర్పించారు. 9 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలంలో టీడీపీ నాయకులు జలదీక్ష నిర్వహించి దాదులూరు శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి,



పోతులయ్య స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల నియోజకవర్గంలో కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.

ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు, నిమ్మకాయల చినరాజప్ప, కిమిడి కళా వెంకట్రావు, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, ఎంఏ షరీఫ్, రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కాలవ




శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, కె.ఎస్ జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, ఏలూరి సాంబశివరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, టీటీ నాయుడు, బీకే పార్థసారథి, గొల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు(గణబాబు), వేగుళ్ళ జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, గద్దె రామ్మోహన్ రావు,



అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మినారాయణ, భూమ అఖిలప్రియ, పల్లె రఘునాథ్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జులు రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.









## న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ..

# ధర్మం ఖచ్చితంగా గెలుస్తుంది!

- కొండపల్లి మున్సిపాలిటీ కొవ్వొత్తుల ప్రదర్శన
- బాబు కోసం మేము సైతం అంటూ వినూత్న నిరసన
- పాల్గొన్న దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం) : కక్ష సాధింపులో భాగంగానే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆధారాలు లేని కేసులు అక్రమంగా ఇరికించి చంద్రబాబును 28 రోజులుగా రిమాండ్ పేరుతో జైల్లో ఉంచడం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ శుక్రవారం కొండపల్లి మున్సిపాలిటీలో టీడీపీ శ్రేణులు 22వ రోజు దీక్ష శిబిరంలో భరత మాత, న్యాయ దేవత రూపంలో మహిళా కౌన్సిలర్లు దీక్ష చేపట్టారు. అనంతరం మార్కెట్ సెంటర్ నుండి బి కాలనీ వాటర్స్ వరకు కొవ్వొత్తులతో వినూత్నంగా ప్రదర్శన నిర్వహించారు. స్కిల్ కేసులో తొలుత రూ.3వేల కోట్ల అవినీతి అని ప్రచారం చేసిన ప్రభుత్వం... అనంతరం. అనంతరం రూ.300 కోట్ల అవినీతి అని ఒకసారి.. లేదు రూ.27 కోట్లు అని మరోసారి చెప్పి న్యాయస్థానాలను సైతం తప్పుదారి పట్టిస్తుందన్నారు. కక్ష సాధింపులోనే చంద్రబాబును రిమాండ్‌కు పంపారని, న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ మావైపే ఉంటుంది చంద్రబాబు ఏనాడు తప్పు చేయలేదన్నారు.

ఈ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబును శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు కలిశారని శాంతి యుతంగా పోరాటం చేయండి, గాంధీ విధానంలో పోరాటం చేయండి, సత్యం గెలవాలి, ధర్మం గెలవాలనే నినాదంతో చంద్రబాబు నేడు శ్రేణులకు పిలుపునిచ్చారని లోకేష్ ములాకాత్ అనంతరం తెలిపారని అన్నారు. అహింస మార్గంలో పోరాటం చేద్దాం, అంతిమ విజయం న్యాయం, ధర్మానిదే, తప్పు కుండా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని దేవినేని ఉమా పేర్కొన్నారు.

## మస్తాన్ వలి బాబా ఆశీస్సులతో చంద్రబాబు నిర్దోషిగా బయటకి వస్తారు



- కోవెలమూడి రవీంద్ర

గుంటూరు పశ్చిమ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో నిజాయితీకి, జవాబుదారితత్వానికి మారుపేరయినా నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా, నిరాధార ఆరోపణలతో జైలుకు పంపటాన్ని నిరసిస్తూ, ఆయన పై పెట్టిన అక్రమ కేసులు కోర్టులో వీగిపోయి నిర్దోషిగా బయటకి రావాలని ప్రార్ధిస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ నేతలు శుక్రవారం గుంటూరు జీటీ రోడ్డులోని హజరత్ కాలే మస్తాన్ వలి బాబా దర్గాలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గని,రుస్తుంబాబు, అబ్దుల్ రహీం, షేక్ చిన్నబాజీ,పఠాన్ అస్మా, వజీర్, అదం సా,మొహమ్మద్ రఫీ, మీరావలి,మస్తాన్ వలి.బుడే , ఖాసీం,రషీద్, గౌసుల్లా, కరీం తదితరులు పాల్గొన్నారు.

## తిక్క జగన్... తలతిక్క నిర్ణయాలు

- లభివృద్ధి లేని రాష్ట్రంగా ఆంధ్రాను జగన్ మార్చాడు
- అరెస్టులతో టీడీపీ గెలుపుని అడ్డుకోలేరన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం) : పిచ్చోడి చేతిలో రాయి, జగన్ రెడ్డి చేతిలో రాష్ట్రం ఒకేలా తయారయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల హక్కుల్ని హరిస్తూ నియంతలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. 'బాబుతో నేను' దీక్షలో భాగంగా తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రెండేళ్ల పాటు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల కేసును విచారించిన సీఐడీ అధికారులు ఇప్పటికీ రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపించలేకపోయారు. నిన్నటి వరకు రూ.3300 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించిన జగన్ రెడ్డి, ఆయన ముఠా తర్వాత రూ.371 కోట్లు అన్నారు, ఇప్పుడు రూ.27 కోట్లు అంటూ ఎలక్టోరల్ బాండ్స్‌ని చూపిస్తున్నారు. పైసా అవినీతి లేని చోట ఏదో జరిగిందని చూపించే ప్రయత్నం చేసి జగన్ రెడ్డి బొక్కబోర్లా పడ్డాడు. అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో తెలుగుదేశం పార్టీ గెలుపుని అడ్డుకోలేరని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్, మండల కార్యదర్శి లుక్కా రేణుకరావు, కనగల వెంకట సత్యనారాయణ, నిమ్మగడ్డ సీతారాంబాబు, గ్రామ అధ్యక్షులు శీలం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు డబ్బులకైనా సర్టిఫికేట్స్ ఇవ్వండి



- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): గత మార్చిలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే సమయంలోనే మార్కుల మెమోలకు సంబంధించి ఫీజు చెల్లింపు చేశారు. ఆగస్టులో మెమోలు ఇవ్వవలసి ఉండగా నేటికి ఇవ్వకపోవడంతో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసనకు జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ, జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ తమ సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక పోస్ట్ కార్యాలయం నుంచి ఈఈ ఎమ్ ఓ ఫారం ద్వారా రూ.200 ఆన్లైన్ మనియర్డార్ చేశారు. ఈ సందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు వివిధ జాతీయ రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల్లో ఐఐటీ, ఐఐఐటి, ఎన్ఐటి వంటి వాటిల్లో సీట్లు పొంది సెప్టెంబర్30 నాటికి సర్టిఫికెట్స్ ఆయా విద్యాసంస్థల్లో సమర్పించవలసి ఉండగా నేటికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మెమోలు అందజేయకపోవడం దారుణమన్నారు. తల్లిదండ్రులే మెమోలు కోసం బ్రతిమాలకునే పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అని... ఈ చర్యను ఖండిస్తూ 200 రూపాయిలు మనియర్డార్ చేస్తున్నామని... ఇకనైనా విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించాలని కోరారు. పిల్లల చెల్లించిన ఫీజులు కూడా దొబ్బేసిన కంసమామ జగన్ అని పెద్దఎత్తున నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళి మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రభుత్వం సర్టిఫికేట్స్ అందించకపోవడం దుర్మార్గమని, కనీసం సర్టిఫికేట్స్ ఇచ్చేందుకు కూడా బోర్డు వద్ద నిధులు లేకపోవడం దారుణమన్నారు. జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య మాట్లాడుతూ వారంలోపు సర్టిఫికెట్స్ జారీ చేయకపోతే జనసైనికులు టీడీపీతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## నారా లోకేష్ సహకారంతో 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- శిక్షణ పొందిన "24"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకులు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధికి మార్గం చూపేందుకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు. తాడేపల్లి మండలం, తాడేపల్లి పట్టణం, తాడేపల్లి మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళలు శుక్రవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 24వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రజలకు అండగా ఉంటూ వస్తున్నారన్నారు.

ఎందరో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, రిక్షాలు, ఇస్త్రీ, ఐస్ క్రీం, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడమే కాకుండా వారికి దుస్తుల రూపకల్పనలో నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇస్తున్నట్లు ఆరుద్ర భూలక్ష్మి చెప్పారు.

## చంద్రబాబు ఎప్పుడూ తప్పు చేయలేదు

- రాష్ట్ర అధికార ప్రతినిధి పొతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): చంద్రబాబు ఎప్పుడూ తప్పు చేయలేదు, చేయరు, చంద్రబాబు పై జగన్ ప్రభుత్వం కక్ష తో అబద్దాలను గాలి పోగు చేసి అక్రమం కేసులో అరెస్టు చేసి జైలుకు పంపటంపై ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పొతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బాబు లోకేష్ విమర్శించే స్థాయి పేర్నానికి లేదని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. బాబుపై పిచ్చి మాటలు మాట్లాడటం మానుకోవాలని ఆయన అన్నారు.

ఎన్నికల్లో ఓటమి పాలవుతామని తెలుసుకొని వైసిపి రెచ్చిపోయి ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పై కక్షా సాధింపులోనే చంద్రబాబును మళ్లీ రిమాండ్ కు పంపారని ఆయన ఆరోపించారు. రాజమండ్రిలోకేష్ ను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు, ముఖేష్ కు పోలీసులు ఆంక్షలు విధించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాజమండ్రి వెళ్ళాలంటే వీసా కావాలా? మనం ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉన్నామా? అని ఆయన ప్రశ్నించారు. గుంటూరులో శనివారం తలపెట్టిన శాంతి ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించడం దుర్మార్గమని, అంగన్వాడి కార్యకర్తలకు పోలీసులు నోటీసులు ఇవ్వటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

# ప్రభుత్వంపై ఆగని పోరు... తగ్గని జోరు

చైతన్యరథం


కోడూరులో ఆందోళన చేపడుతున్న కార్యకర్తలు


నిడదవోలులో శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ కు నివాళులర్పిస్తున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు


మైలవరం నియోజకవర్గం గొల్లపూడిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


పొన్నూరు నియోజకవర్గం, తక్కెళ్ళపాడులో చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని మైనార్టీ కార్యకర్తల ప్రార్థనలు


రాజంపేటలో కార్యకర్తలో నిరసన తెలుపుతున్న నాయకులు


శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


ఆళ్లగడ్డలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న భూమా అఖిలప్రియా


రాయచోటిలో శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రమేష్ కుమార్ రెడ్డి


చంద్రబాబుకు మద్దతుగా రోడ్లు ఊడ్చి నిరసన తెలుపతున్న టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి


పెడనలో శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు, జనసేన నాయకులు


అనపర్తిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


కదిరిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కందికుంట వెంకట ప్రసాద్


కడపలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఆర్.మాధవిరెడ్డి


మచిలీపట్నంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కొనకళ్ల నారాయణరావు


పెనుకొండలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బి.కే పార్థసారథి

# ప్రభుత్వంపై ఆగని పోరు... తగ్గని జోరు


జమ్మలమడుగులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న సీ.హెచ్ భూపేష్ రెడ్డి


మదనపల్లిలో సంతకాలు సేకరణ చేస్తున్న కార్యకర్త


పాణ్యంలో గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష


కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


విజయవాడలో పోస్టు కార్డుల ఉద్యమం చేపడుతున్న మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు


విజయవాడలో ఎమ్ఎస్ బేగ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


చంద్రబాబు అరెస్టుకు నిరసన చేపడుతున్న టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు


అనంతపురంలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి


డోన్‌లో టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


మార్కాపురంలో చంద్రబాబుకు మద్దతుగా దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


ఒంగోలులో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


అనంతపురంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


గుంతకల్లులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న జితేంద్రగౌడ్


రాజోలులో సిల్క్‌డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న గొల్లపల్లి

చైతన్యరథం

# ప్రభుత్వంపై ఆగని పోరు... తగ్గని జోరు



రామచంద్రపురంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం



పల్నాడులో జలదీక్ష చేపడుతున్న కార్యకర్తలు



మడకశిరలో చంద్రబాబుకు మద్దతుగా నిరసన ర్యాలీ చేపడుతున్న కార్యకర్తలు



కావాలిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు




కొత్తపేట నియోజకవర్గంలో వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బండారు సత్యానందరావు



ఆదోనిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మీనాక్షీనాయుడు



పత్తికొండలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కే.ఈ శ్యామ్ బాబు



జగ్గయ్యపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న నెట్టెం రఘురామ్



తాడికొండలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెనాలి శ్రావణ్ కుమార్




రాప్తాడులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



గిద్దలూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ముత్తముల అశోక్ రెడ్డి



జగ్గంపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న జ్యోతుల నెహ్రూ




కాకినాడలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష



విజయవాడలో గద్దె అనురాధ ఆధ్వర్యంలో శ్రేణులతో కలసి రిలే నిరాహార దీక్ష



విశాఖలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

# ప్రభుత్వంపై ఆగని పోరు... తగ్గని జోరు




పెనమలూరులో ప్రజలకు సిల్క్ డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న కార్యకర్తలు


రాజానగరంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బొడ్డు వెంకటరమణ చౌదరి


పుట్టపర్తిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పల్లె రఘునాథరెడ్డి


నందిగామలో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న తంగిరాల సౌమ్య, బోడె ప్రసాద్


అమలాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


గోపాలపురంలో రోడ్డుపై రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


అనంతపురం రూరల్ నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల జలదీక్ష


వినుకొండలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల వినూత్న నిరసన


ఎమ్మిగనూరులో కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న నేతలు


మండపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలకు మెడలో జెండాలు వేసి సంఘీభావం తెలుపుతున్న జోగేశ్వరరావు


ప్రత్తిపాడులో వరుపుల సత్యప్రభరాజా ఆధ్వర్యంలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


గోకవరంలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ నేతలు


విశాఖలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు


పార్వతీపురం జిల్లా కురుపాంలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష

# ఆసియా క్రీడల్లో భారత్‌కు వంద పతకాలు ఖాయం

- ఇప్పటికే 95 పతకాలు.. ఖచ్చితంగా మరో ఏడు పతకాలు
- చరిత్రలో తొలిసారిగా సెంచరీ పతకాలు
- అత్యధికంగా 22 గోల్డ్ మెడల్స్
- అథ్లెటిక్స్, షూటింగ్‌లో ఎక్కువ పతకాలు






న్యూఢిల్లీ : ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా సెంచరీ కొట్టబోతోంది. ఇప్పటికే 95 పతకాలు సాధించిన భారత్‌కు మరో ఏడు పతకాలు రానున్నాయి. దీంతో ఆసియా క్రీడల చరిత్రలో మొదటిసారిగా భారత్ వంద పతకాలు మార్క్‌ను దాటుతోంది. 72 ఏళ్ల చరిత్రను తిరగరాస్తూ అత్యధికంగా 22 బంగారు పతకాలను గెల్చుకుంది. కాంపౌండ్ ఆర్చరీలో మూడు, కబడ్డీలో రెండు, పురుషుల క్రికెట్‌లో ఒక పతకం ఖాయమై పోయాయి. దీంతో పతకాల సంఖ్య 102కు చేరుతుంది. ఇంకా రెజ్లింగ్, చెస్ క్రీడల్లో కూడా పతకాలు సాధించే అవకాశముంది. అథ్లెటిక్స్, షూటింగ్‌లో ఎక్కువ పతకాలు సాధించారు.

అథ్లెటిక్స్‌లో మొత్తం 29 పతకాలు రాగా అందులో 9 బంగారు పతకాలు, 14 రజితాలు, 9 కాంస్యాలు ఉన్నాయి. షూటింగ్‌లో ఏడు బంగారు, తొమ్మిది రజితాలు, ఆరు కాంస్యాలతో కలిపి మొత్తం 22 పతకాలు సాధించారు. ఈక్వెస్ట్రియన్‌లో భారత్ 42 ఏళ్ల తర్వాత మొదటిసారిగాలో వ్యక్తిగత, టీమ్ రెండు ఈవెంట్లలోనూ బంగారు పతకాలు సాధించింది. సయిలింగ్, రోయింగ్‌లోనూ మన క్రీడకారులు మంచి ప్రతిభను కనబరిచారు. పతకాల సంఖ్యను పెంచారు.

పురుషుల బ్యాడ్మింటన్‌లోనూ చారిత్రాత్మక రజిత పతకాన్ని సాధించింది. టీమ్ ఈవెంట్‌లో చైనాపై భీకర పోరు జరిపి ఓడిపోయింది. మొదటిసారిగా ఆసియా క్రీడల్లో ఈసారి క్రికెట్‌ను ప్రవేశపెట్టగా మహిళా జట్టు గోల్డ్ సాధించగా ఫైనల్ చేరిన పురుషుల జట్టు కూడా ఫామ్‌ను బట్టి గోల్డ్ సాధించే అవకాశాలు ఉన్నాయి. కాగా శనివారం రోజు కూడా భారత్ అథ్లెట్లు తమ సత్తా చాటనున్నారు. ఇంకా మరిన్ని పతకాలు పెరిగే అవకాశముంది. కాగా ఆదివారంతో ఆసియాక్రీడలు ముగియనున్నాయి.

# జీ 20 పార్లమెంట్ స్పీకర్ల సమ్మిట్‌కు.. హాజరు కానున్న కెనడా



న్యూఢిల్లీ : జీ20 పార్లమెంట్ స్పీకర్ల సమ్మిట్‌కు కెనడా హాజరు కానున్నది. భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ ఈ సదస్సుకు హాజరవుతామని ఆ దేశం స్పష్టం చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయం తెలిపారు. మీడియాతో శుక్రవారం మాట్లాడిన ఆయన అక్టోబరు 12 నుంచి 14 వరకు ఢిల్లీలో జీ20 పార్లమెంటరీ స్పీకర్స్ సమ్మిట్ (పీ20) జరుగుతుందని చెప్పారు. జీ20 కూటమి దేశాలను ఈ సదస్సుకు ఆహ్వానించినట్లు వివరించారు. దీనికి హాజరవుతామని కెనడా సెనేట్ స్పీకర్ ధృవీకరించినట్లు వెల్లడించారు. కాగా, భారత్‌లో జరుగనున్న జీ20 పార్లమెంటరీ స్పీకర్స్ సమ్మిట్‌కు పాన్ ఆఫ్రికన్ పార్లమెంట్ తొలిసారి హాజరవుతున్నదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. అయితే అంతర్గత కారణాల వల్ల జర్మనీ, అర్జెంటీనా ఈ సమ్మిట్‌కు హాజరుకావడం లేదని చెప్పారు. 'ప్రజాస్వామ్యానికి భారతదేశం తల్లి' అన్న పేరుతో నిర్వహించే 9వ జీ20 పార్లమెంటరీ స్పీకర్స్ సమ్మిట్‌లో పలు అంశాలపై చర్చ జరుగుతుందని స్పీకర్ ఓం బిర్లా వివరించారు.

# అమృత్‌సర్ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- నలుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు



అమృత్‌సర్ : అమృత్‌సర్‌లోని మజితా రోడ్‌లోని ఓ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఓ మహిళతో సహా నలుగురు మృతి చెందారు. దాదాపు ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని స్థానిక అస్పత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో పెద్ద మొత్తంలో రసాయనాలు నిల్వ ఉంచారు. ప్రమాదం జరిగినప్పుడు ఫ్యాక్టరీలో కొన్ని పనులు జరుగుతుండగా మంటలు చెలరేగడంతో కార్మికులు లోపలే ఉన్నారు. నిన్న అర్థరాత్రి నుండి నిరంతరంగా మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు ప్రారంభించగా, ఈరోజు తెల్లవారు జామున 3:30 గంటల ప్రాంతంలో మంటలు పూర్తిగా ఆర్పివే శారు. 13 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెచ్చినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

అమృత్‌సర్ జిల్లా అగ్నిమాపక అధికారి దిల్‌బాగ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 3:30 గంటలకు మంటలు చెలరే గాయి. డ్రమ్ముల్లో మద్యం నిల్వ ఉండడంతో ఫ్యాక్టరీ లోపల పేలు ళ్లు సంభవించాయి. దాదాపు 14 అగ్నిమాపక యంత్రాలు రంగం లోకి దిగి మంటలను ఆర్పేందుకు 4 గంటల సమయం పట్టింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించగా.. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. అగ్నిప్రమాదానికి గల కారణాలను, దాని వల్ల జరిగిన నష్టాన్ని తెలుసుకోవడానికి పోలీసు బృందాలు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నాయని పోలీసు అధికారి తెలిపారు. అమృత్‌సర్ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం, నలుగురు మృతి, పలువురు గల్లంతయ్యారు. అమృత్‌సర్‌లోని మజితా రోడ్‌లోని ఓ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించి, ఒక మహిళతో సహా కనీసం నలుగురు మరణించారు.

# రెండు రోజుల్లో తెలంగాణకు ఎన్నికల షెడ్యూల్




- నవంబర్ చివర్లో ఒకే విడతలో ఎన్నికలు
- డిసెంబర్ 10 నుండి 15 మధ్య ఫలితాలు
- ఎన్నికల కమిషన్ కసరత్తు

న్యూఢిల్లీ : తెలంగాణాతోపాటు ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ రానున్నట్లు ఎన్నికల కమిషన్ వర్గాలు వెల్లడిరదాయి. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్న ఎన్నికల కమిషన్ శుక్రవారం ఎన్నికలు జరిగే రాష్ట్రాల పరిశీలకులతో మీటింగ్ నిర్వహించింది. ఈసి వర్గాలు తెలుపుతున్న సమాచారం ప్రకారం ఈనెల 8 నుండి 10వ తేదీలోపు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘర్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. నక్సల్స్ ప్రభావం ఉన్న చత్తీస్‌ఘడ్‌లో మాత్రం రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. తెలంగాణకు నవంబర్ చివరి వారంలో ఎన్నికలు జరిగే అవకాశముంది. కాగా డిసెంబర్ 10 నుండి 15 మధ్య ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు వస్తాయాని అంటున్నారు.

# అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం

- ఏడుగురు మృతి.. పదుల సంఖ్యలో గాయాలు



ముంబయి: మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఓ అపార్ట్‌మెంట్లో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోరేగావ్ లోని 7 అంతస్థుల ఓ భవనంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సెల్లార్ లోని ఓ బట్టకు మంటలు అంటుకున్నాయి. అవి కాస్తా.. దావానలంలా వివిధ ఫ్లోర్లలోని ఇళ్లకు వ్యాపించాయి. స్థానికులు అప్రమత్తం అయ్యేలోపే నష్టం జరిగిపోయింది. మంటల కారణంగా 7 మంది సజీవ దహనం అయ్యారు. 40 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం సైతం సంభవించింది.

పదుల సంఖ్యలో కార్లు, బైక్ లు దగ్ధమయ్యాయి. ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైలులో వృద్ధ దంపతులపై మూత్ర విసర్జన చేసిన వ్యక్తి



లక్నో: రైలులో ప్రయాణించిన వృద్ధ దంపతులపై మద్యం సేవించిన వ్యక్తి మూత్ర విసర్జన చేశాడు. దీంతో వారు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడ్ని రైలు నుంచి దించి వేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో ఈ సంఘటనజరిగింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రిటైర్డ్ శాస్త్రవేత్త దంపతులు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లోని థర్డ్ ఏసీ కోచ్‌లో ప్రయాణించారు. అదే కోచ్‌లో ప్రయాణించిన రితేష్ రైలులో మద్యం తాగాడు. ఆ వృద్ధ దంపతులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వాదం జరిగింది. వృద్ధ దంపతులున్న బెర్త్‌పై రితేష్ మూత్ర విసర్జన చేశాడు. కాగా, వృద్ధ దంపతులు ఈ విషయాన్ని టీటీఈ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రైల్వే హెల్ప్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఆ రైలు ఝాన్సీ స్టేషన్‌కు చేరగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) సిబ్బంది ఆ కోచ్ వద్దకు వచ్చారు. వృద్ధ దంపతులపై మూత్ర విసర్జన చేసిన రితేష్‌ను రైలు నుంచి దించివేశారు. టీటీఈ స్టేట్‌మెంట్ ఆధారంగా అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్‌లో అందుకే పర్యటించచలేదు: పుతిన్

భారత్ దిగ్విజయంగా జీ20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరుకాలేదు. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యా చమురును ఆంక్షలను ధిక్కరించి మరీ భారత్ చౌకగా కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు రాకపోవడంపై చర్చ జరిగింది. తాజాగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతినే స్వయంగా తాను ఎందుకు భారత్‌కు రాలేదో వివరణ ఇచ్చాడు.

రష్యాలోని సోచి నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రస్తావించాడు. భారత్, రష్యా మధ్య విభేదాలు సృష్టించేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. పశ్చిమ దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం పని చేస్తున్న భారత్‌పై కుట్రలు, కుతంత్రాలు పనిచేయవని అన్నారు. ఇందులో భాగంగానే భారత్ సహా ఇతర దేశాలకూ ఆ ప్రమాదం ఉన్నదని తెలిపాడు. అయితే, భారత్ స్వతంత్రంగా పని చేస్తున్నదని వివరించాడు.



భారత ప్రభుత్వం ఆ దేశ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్నదని పేర్కొన్నాడు. ఈ కారణంగానే రష్యా నుంచి భారత్‌ను దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, అవి అర్థం లేనివని స్పష్టం చేశాడు. భారత అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన జీ20 సదస్సుకు రావాలని తాను అనుకున్నాడని, కానీ, ఆ సమావేశాలను పొలిటికల్ షోగా మార్చకూడదనే అభిప్రాయంతోనే భారత్‌కు రాలేదని పుతిన్ వివరించాడు. సమావేశాలకు వచ్చి తన స్నేహితులకు ఎందుకు సమస్యలు సృష్టించాలని అడిగాడు. భారత్ సహా ఇతర మిత్ర దేశాలు ఇరకాటంలో పడకూడదనే తాను జీ20 సదస్సుకు గైర్హాజరైనట్టు వివరించాడు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించాడు.

ఉక్రెయిన్ పై యుద్ధానికి గాను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఐసీసీ సభ్యదేశాల్లో ఆయన పర్యటిస్తే అరెస్టు ముప్పు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## పాక్ అణు కార్యాలయం సమీపంలో భారీ పేలుడు..



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ దేరా ఘాజీ ఖాన్‌లోని అణు కమిషన్ కార్యాలయం సమీపంలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు పేలుడు శబ్దం వినిపించడంతో బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌ల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో పేలుడు సంభవించిన ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకున్నాయి. పేలుడుకు గల కారణాలు, పేలుడులో ఎవరైనా చనిపోయారా అనేది వెంటనే తెలియరాలేదు. అయితే ఈ భారీ పేలుడు వెనుక డ్రోన్ దాడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో బలూచిస్తాన్ మరియు ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన వరుస ఆత్మాహుతి దాడులు 65 మంది వరకు మరణించడం తీవ్ర ఆందోళనకు దారితీసింది.

## వివేక్ రామస్వామి కారుని ఢీ కొట్టిన నిరసనకారులు..



ఉక్రెయిన్‌పై వివేక్ రామస్వామి కామెంట్స్ నేపథ్యంలో ఆయనకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ మద్దతుదారులు నిరసన తెలిపారు. రామస్వామి వైఖరిని నిరసిస్తూ కొందరు దాడికి ప్రయత్నించారు. కొందరు నిరసనకారులు తన కాన్వాయ్‌లోని వాహనంపై దాడి చేశారని వివేక్ రామస్వామి ఆరోపించారు. తాను అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఉక్రెయిన్‌కు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తానని వివేక్ రామస్వామి స్పష్టం చేశారు.

అయోవాలోని గ్రిన్నెల్‌లో ఈ ఘటన జరిగింది. అయితే, వివేక్ రామస్వామి ఆరోపణలకు సంబంధించి ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగిందనేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు వెల్లడించారు. మరో వైపు ఇలాంటి దాడులతో తనను అడ్డుకోలేరని,తన వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని వివేక్ చెప్పారు. ఇద్దరు నీలి రంగు హోండా సివిక్ కారుతో నా కాన్వాయ్‌లోని ఎస్‌యూవీని ఢీ కొట్టారు. అనంతరం మా సిబ్బందికి అసభ్య సంజ్ఞలు చేశారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. కారుతో ఢీ కొట్టిన వాళ్లు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయారు" అని వివేక్ రామస్వామి ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తమ అభిప్రాయాలు తెలిపే హక్కు ఉంటుందని, అందుకు ఇది సరైన విధానం కాదని మరో ట్వీట్‌లో తెలిపారు. ప్రస్తుతం వివేక్ రామస్వామి నిరసనకారులతో మాట్లాడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## అణు క్షిపణిని పరిక్షించిన రష్యా

### 'స్కైఫాల్' 20,000 కిలోమీటర్లు ఎగురుతుంది

ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమ దేశాల ఆంక్షల మధ్య రష్యా కొత్త అణు క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. రష్యా బ్యూరేవెస్ట్నిక్ 'స్కైఫాల్' క్షిపణిని పరీక్షించింది, ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనది మరియు వేగవంతమైనది అని పేర్కొంది. 'స్కైఫాల్' అనే పేరును నాటో పెట్టింది.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే ఈ క్షిపణిని 2018లో ప్రస్తావించారు. ఇది రష్యా వ్యూహాత్మకమైన ఆధిక్యతను కొనసాగించడంలో సహాయపడుతుందని పుతిన్ అన్నారు. ఇది న్యూక్లియర్ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగల అణుశక్తితో పనిచేసే క్రూయిజ్ క్షిపణి. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ నివేదిక ప్రకారం, 'స్కైఫాల్' క్షిపణి 20,000 కి.మీ కంటే ఎక్కువ దూరాన్ని కవర్ చేయగలదు.

ఈ క్షిపణి రష్యాలోని వివిధ ప్రాంతాల నుంచి అమెరికాను లక్ష్యంగా చేసుకోగలదు. 50-100 మీటర్ల దిగువన ఎగిరే క్షిపణి గగనతల రక్షణ రాడార్ వ్యవస్థలను దాటుకుని లక్ష్యాన్ని చేరుకోవడం కూడా విశేషమే. స్కైఫాల్ ఫోర్స్‌ను ప్రస్తావిస్తూ రష్యాకు వ్యతిరేకంగా ఎవరూ అణ్వాయుధాలను ఉపయోగించరని పుతిన్ పేర్కొన్నారు.



## స్పెయిన్‌లో భారీ పొడవాటి మెడ గల డైనోసార్ అవశేషాలను కనుగొన్నారు



దాదాపు 122 మిలియన్ సంవత్సరాల క్రితం, స్పెయిన్ మునుపెన్నడూ చూడని భారీ డైనోసార్‌కు నిలయంగా ఉంది, కొత్త శిలాజాలు చూపించాయి. కొత్తగా వర్ణించిన జాతికి గరుంబాటిటన్ మోరెలెన్సిస్ అని పేరు పెట్టారు. ఇది మోరెల్లా నగరానికి సమీపంలోని శాంట్ అంటోని డి లా వెస్పా శిలాజ ప్రదేశంలో త్రవ్వకాలలో కనుగొనబడింది. సెప్టెంబర్ 28న జూలాజికల్ జర్నల్ ఆఫ్ ది లిన్నియన్ సొసైటీలో ప్రచురించబడిన కొత్త అధ్యయనంలో పరిశోధకులు తమ పరిశోధనలను వివరించారు.

సౌరోపాడ్ శిలాజం - పొడవాటి మెడలు, పొడ వాటి తోకలు, చిన్న తలలు, నాలుగు మందపాటి, స్తంభాల వంటి కాళ్ళతో డైనోసార్‌లు - ఒక దశాబ్దం క్రితం 2005, 2008 మధ్య తవ్వకంలో కనుగొనబడ్డాయి.

గరుంబాటిటాన్ మోరెలెన్సిస్ అనేది టైటానో సార్ జాతి, ఇది సౌరోపాడ్‌ల ఉప సమూహం, దాదాపు 66 మిలియన్ సంవత్సరాల క్రితం డైనోసార్-చంపే గ్రహశకలం ఢీకొనే వరకు జీవించి ఉన్న ఏకైక వంశం ఇది.

త్రవ్వకాలలో, పరిశోధకులు కేవలం ఒక అవశేషాలను మాత్రమే కాకుండా, ముడింటిని కనుగొన్నారు. అవశేషాలలో భారీ వెన్నుపూస, పొడవాటి కాలు ఎముకలు, పాదాల ఎముకల రెండు పూర్తి సెట్లు ఉన్నాయి, ఇది సౌరోపాడ్‌లకు చాలా అరుదుగా కనుగొనబడింది.

శాస్త్రవేత్తలు అంచనాల ప్రకారం ఈ అవశేషాలు దిగువ క్రెటేషియస్ కాలం (సుమారు 145 నుండి 66 మిలియన్ సంవత్సరాల క్రితం) నాటివి అన్నారు.

## సిరియాలో మిలిటరీ అకాడమీపై డ్రోన్ దాడి

### - 100 మందిపైగా మృతి

సిరియాలో మిలిటరీ అకాడమీపై డ్రోన్ దాడి జరిగింది. హెూమ్స్ ప్రావిన్స్‌లో సైనిక కళాశాల గ్రాడ్యుయేషన్ వేడుక జరుగుతున్న సమయంలో జరిగిన దాడిలో 100 మందికి పైగా మృతి చెందారు. సుమారు 125 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో మిలిటరీ క్యాడెట్స్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉన్నట్లు సిరియా మిలిటరీ అధికారులు తెలిపారు. సిరియా అంతర్యుద్ధంలో ప్రభుత్వంతో పోరాడుతున్న తిరుగుబాటుదారులు గానీ, జిహాదిస్టులు గానీ, ఈ దాడిపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదని., అయితే, సాయుధ ఉగ్ర సంస్థలే గ్రాడ్యుయేషన్ డేను లక్ష్యంగా చేసుకొని దాడికి పాల్పడినట్లు ఆరోపించారు.

మిలిటరీ కాలేజీలో శిక్షణ పూర్తికావడంతో గురువారం క్యాడెట్స్‌కు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేకు వారి కుటుంబ సభ్యులు, సైనిక అధికారులు భారీ ఎత్తున తరలివచ్చారు. వేడుక ముగిశాక అధికారులు, మిలిటరీ క్యాడెట్స్ బయటకు వెళ్తుండగా ఆకస్మాత్తుగా డ్రోన్ దాడి జరిగింది. ఒక్క నిమిషం ఏం జరుగుతుందో అర్థం చేసుకునేలోగానే వందల మంది రక్తపు మడుగుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న దృశ్యాలు కనిపించాయి. ఆ ప్రాంతమంతా



రక్తపు గాయాలతో, ఆహాకారాలతో భీతావాహ దృశ్యం కనిపించింది. బాధితుల ఆర్తానాదాలతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. డ్రోన్ దాడి నేపథ్యంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తున్నట్లు సిరియా ప్రభుత్వం ప్రకటించింది.